www.vaarthavedhikasurya.com


RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | గురువారం 10, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 267 | పేజీలు: 08 | వెల: 5/



## నమిబియా పర్యటనలో మోడీ

**ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం**

**న్యూఢిల్లీ,జూలై9(వార్త వేదిక సూర్య):** నమిబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమిబియా అధ్యక్షురాలు నెతుంబో నందిద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోడీ

మిగతా 2లో..

## జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

- ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు
- జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్
- బేసిన్లు లేవు.. భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్
- ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్



**హైదరాబాద్,జూలై9(వార్త వేదిక సూర్య):** గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాం టిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు

మిగతా 2లో..



## దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

- బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు
- దాదాపు 25కోట్ల మంది విధులు బహిష్కరించినట్లు సమాచారం

**న్యూఢిల్లీ,జూలై9(వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూని యన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూతపడ్డాయి. కోయికోడ్, మలప్పురం, కన్నూర్, కాసర్‌గడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో

మిగతా 2లో..

## రాజస్థాన్ చురులో కుప్పకూలిన జెట్


- ఇద్దరు పైలెట్లు దుర్మరణం

**జయపుర,జూలై9(వార్త వేదిక సూర్య):** రాజస్థాన్‌లోని చురు జిల్లాలో భానుడా గ్రామ సమీపంలో భారతవైమానిక దళానికి చెందిన జాగ్వార్ పైలెట్ జెట్ కూలి, ఇద్దరు పైలెట్లు మరణించారు. ఐదు నెలల్లో జాగ్వార్ యుద్ధ విమానాలు కూలిన మూడో సంఘటన ఇది. విమానం పంటపొలాల్లో కూలిపోవడంతో ధ్వంసమైంది. తీవ్రంగా దెబ్బతిన్న స్థితిలో ఇద్దరు పైలెట్ల మృతదేహాలను కనుగొన్నారు. బుధవారం



మధ్యాహ్నం 1:32 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. జాగ్వార్ ప్రమాదాన్ని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ధృవీకరించింది. రాజస్థాన్ లోని చురు సమీపంలో సాధారణ శిక్షణ కార్యక్రమంలో భాగంగా వెళ్తున్న ఐఏఎఫ్ జాగ్వార్ శిక్షణ విమానం ప్రమాదవశాత్తూ కుప్పకూలిందని ఇద్దరు పైలట్లు మరణించారని, పౌర ఆస్తికి ఎలాంటి నష్టం కలుగలేదని ఐఏఎఫ్ ప్రమాదం వల్ల మరణించిన పైలట్ల కుటుంబాలకు అండగా నిలుస్తామని ప్రకటించింది. రాజస్థాన్ లో ఐఏఎఫ్ పలు వైమానిక స్థావరాలను నిర్వహిస్తోంది. జోధ్ పూర్, బికనీర్ లో ప్రధాన స్థావరాలు ఉన్నాయి.

మిగతా 2లో..



## ఆ ఎనిమిది మంది ఇక మరణించినట్లే..

- సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8మంది
- వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు
- కాలి బూడిదై ఉంటారని వెల్లడి..
- కుటుంబాలకు సమాచారం

**హైదరాబాద్,జూలై9(వార్త వేదిక సూర్య):** సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు పక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి

మిగతా 2లో..




## నమ్మి ఓట్లేస్తే.. సీమకు నీళ్ళు తరలిస్తారా

- నీటి వాటాలపై మీరేం చేశారో.. మేమేం చేశామో తేలుద్దాం
- అసెంబ్లీ కాదంటే.. మీ ఫామ్ హౌజ్‌లో చర్చకు మేం రెడీ
- నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం
- మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్

**హైదరాబాద్,జూలై9(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్లు రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కి మా మంత్రులను

మిగతా 2లో..

## ఎరువుల కొరత లేకుండా సహకరిస్తాం..

**ఫలించిన సీఎం రేవంత్ అభ్యర్థన**

**తక్షణమే యూరియా సరఫరాకు నడ్డా ఆదేశం**



**న్యూఢిల్లీ,జూలై9(వార్త వేదిక సూర్య):** యూరియా కోటా పెంచాలని ఇటీవల ఢిల్లీ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఎరువుల కొరత లేకుండా రాష్ట్రానికి సహకరిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర అవసరాల మేరకు ఎరువులను సరఫరా చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు జారీ చేశారు. యూరియాను సాగేతరాలకు మళ్లించకుండా చూడాలన్నారు.

మిగతా 2లో..



## గుజరాత్‌లో ఘోరప్రమాదం కూలిన వంతెన

- వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు
- 9మంది మృతి.. పలువురికి గాయాలు

**అహ్మదాబాద్,జూలై9(వార్త వేదిక సూర్య):** గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు

మిగతా 2లో..

## పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ

- మైనింగ్ ఆదాయంపై పూర్తి అకౌంటబులిటీ
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య

**న్యూఢిల్లీ,జూలై9(వార్త వేదిక సూర్య):**



ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ పక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని

మిగతా 2లో..

## జూబ్లీహిల్స్‌లో పోటీకి సిద్ధం

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆసక్తి ఉంది
- బిజెపి మహిళానేత మాధవీలత



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఆసక్తి ఉందని, పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నానని, బిజెపి మహిళానేత మాధవీలత అన్నారు. అయితే పార్టీ తీసుకునే ఎలాంటి నిర్ణమైనా కట్టుబడి పని చేస్తానని అన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్.. పార్టీ వీడి ఎందుకు

మిగతా 2లో..



## భారతీయ నర్సు నిమిషాకు ఉరిశిక్ష

- యెమెన్ జాతీయుడి హత్య కేసు
- క్షమా భిక్ష తిరస్కరించిన అధ్యక్షుడు
- జూలై 16న ఉరిశిక్ష అమలుకు నిర్ణయం

**న్యూఢిల్లీ,జూలై9(వార్త వేదిక సూర్య):** యెమెన్ జాతీయుడి హత్య కేసులో ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# రాజస్థాన్ చురులో కుప్పకూలిన జెట్

(మొదటి పేజీ తరువాయి)
పంటపొలాల్లో జాగ్వార్ ఫైలెట్ జెట్ పెద్ద శబ్దంతో కుప్పకూలడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. వారే పరుగుపరుగున ప్రమాద స్థలానికి వచ్చి మంటలను ఆర్పేయత్నం చేశారు. ఐదు నెలల్లో కుప్పకూలిన ఐదో జాగ్వార్ జెట్ ఇది. మార్చ్ 7న అంబాలాలో టేకాఫ్ అయిన కొద్ది సేపటికే సాంకేతిక సమస్యతో జాగ్వార్ కూలిపోయింది. పైలెట్లు సురక్షితంగా బయటపడ్డారు. ఏప్రిల్ 2న గుజరాత్‌లోని జామ్ నగర్ సమీపంలో జాగ్వార్ ట్విన్ సీటర్ ట్రైనర్ విమానం కూలిపోయింది. ఆ ప్రమాదంలో ఇద్దరు పైలెట్లలో ఒకరు చనిపోగా,మరొకరు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఏడాది ఇప్పటివరకూ ఐఏఎఫ్ ఐదు ప్రమాదాలను చూసింది. మొదట ఫిబ్రవరి 6న గ్వాలియర్ నుంచి బయలుదేరిన మిరాజ్ 2000 విమానం మధ్యప్రదేశ్ శివపురి సమీపంలో కూలిపోయింది. ఇద్దరు పైలెట్లు సురక్షితంగా బయటపడ్డారు. మార్చ్ 7న అంబాలా జాగ్వార్ ప్రమాదం జరిగిన రోజునే, తూర్పు సెక్టార్ లోని బాగ్డోగ్రా ఎయిర్ బేస్ వద్ద ఏఎన్ 32 కార్గో విమానం ప్రమాదానికి గురైంది. తరచు విమాన ప్రమాదాల ఆందోళన కలిగిస్తున్నాయి. 20172022 మధ్య 20 యుద్ధ విమానాలు కూలిపోయాయని, ఏడు హెలికాప్టర్లు, ఆరు శిక్షణ విమానాలు ఒక రవాణా విమానం కూలిపోయిందని గత డిసెంబర్‌లో పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో పేర్కొంది.

# జూబ్లీహిల్స్‌లో పోటీకి సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)
వెళ్లిపోయారో ఆయనకే తెలియదని బీజేపీ నేత మాధవీత వ్యంగ్యంగా అన్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ.. హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా తనకు అధిష్టానం అవకాశం ఇస్తే.. ఆ రోజు పార్టీలో మగాళ్లు లేరా అని రాజాసింగ్ ప్రశ్నించారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. అయినా రాజాసింగ్ తన తమ్ముడేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో ఇలా వీడి వెల్లడం సరికాదన్నారు. సమస్యలను చర్చించుకోకుండా బహిరంగంగా విమర్శలు చేయడం కూడా సరికాదన్నారు. బుధవారం హైదరాబాద్‌లో బీజేపీ నేత మాధవి లత మాట్లాడుతూ.. మొన్నటి ఎన్నికల్లో తన తమ్ముడు రాజా సింగ్ కంటే తనకే ఎక్కువ ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు. గోషామహల్ కాదు ప్రస్తుతం అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను పర్యటిస్తున్నానన్నారు. తనకు ఒక్క గోషామహల్ నియోజకవర్గమే కాదని.. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు తన పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎవరనేది అధిష్టానం ఇష్టమన్నారు. తనకు అవకాశం ఇస్తే బరిలో ఉంటానని మాధవి లత వెల్లడించారు. పేద ప్రజల ఇళ్లు కూలుస్తున్న హైడ్రా.. ఫాతిమా కాలేజీ విషయంలో ఎందుకు భయపడుతుందో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆమె డిమాండ్ చేశారు. తన పార్లమెంట్ పరిధిలోని వేలాది మంది ప్రజలు రోడ్డున పడే పరిస్థితి నెలకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీ ఇచ్చే డబ్బుల మూటలతో ఈ ప్రభుత్వం నోరు కట్టేస్తుందని మండిపడ్డారు. దీనిపై త్వరలో తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా మాధవి లత బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ స్థానానికి ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. దీనిపై మరికొద్ది రోజుల్లో ఎన్నికల సంఘం ప్రకటన చేయనుంది. ఈ నేపథ్యంలో ఈ ఉప ఎన్నికపై మాధవి లత స్పందించడం ద్వారా తాను బరిలో ఉంటానని సంకేతాలు ఇచ్చారు.

# భారతీయ నర్సు నిమిషాకు ఉరిశిక్ష

(మొదటి పేజీ తరువాయి)
వచ్చే వారం జూలై 16న ఉరిశిక్ష అమలు చేయనున్నారు. గత సంవత్సరం, కేరళకు చెందిన నిమిషా ప్రియకు యెమెన్ అధ్యక్షుడు మరణశిక్షను ఆమోదించిన విషయం తెలిసిందే. అప్పటి నుండిఈ విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని, ఆమె కుటుంబసభ్యులతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతున్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. సాధ్యమైన అన్ని సహాయాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఉరిశిక్ష పడిన ప్రియా క్షమాభిక్షను ఆ దేశ అధ్యక్షుడు రషద్ అల్‌అలిమి గతంలో తిరస్కించారు. 2017 నుంచి యెమెన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న నిమిష ప్రియాకు హత్య నేరానికి గాను 2018లో అక్కడి సుప్రీంకోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు నిచ్చింది. తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసిన ప్రియా హత్యచేసినట్టు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. ఈ కేసులోనే ఆమెను దోషిగా నిర్ధారించిన ట్రయల్ కోర్టు.. ఉరిశిక్ష ఖరారు చేసింది. దీనిపై ఆమె అక్కడ సుప్రీం కోర్టులో అప్పీల్ చేయగా.. కింద కోర్టు తీర్పును సమర్ధించింది. చివరకు క్షమాభిక్ష కోసం యెమెన్ అధ్యక్షుడికి ప్రియా పెట్టుకున్న అభ్యర్థన తిరస్కరణకు గురయ్యింది. కోచిలో పలువురు ఇళ్లలో పనికి వెళ్లే తన తల్లికి సాయంగా ఉండాలని నిర్ణయించుకున్న నిమిష ప్రియ 19 ఏళ్లు కూడా నిండకుండానే 2008లో యెమెన్‌కు వెళ్లింది. యెమెన్‌కు వెళ్లిన మూడేళ్లకి, కోచికి తిరిగి వచ్చిన నిమిష, టామీ థామస్ అనే ఆటో డ్రైవర్‌ను పెళ్లాడింది. పెళ్లయిన తర్వాత థామస్ కూడా నిమిషతో కలిసి యెమెన్ వెళ్లాడు. అక్కడ ఒక ఎలక్ట్రీషియన్‌కు అసిస్టెంట్‌గా పని చేశారు. అయితే 2012లో నిమిషకు ఒక కూతురు పుట్టాక, యెమెన్‌లో బిడ్డను పెంచడం కష్టమవుతుందని, థామస్ పాపతో కలిసి భారత్‌కు తిరిగి వచ్చేశారు. రెండేళ్ల తర్వాత, 2014లో ఒక బిజినెస్ పార్టనర్‌తో నిమిష సొంతంగా ఒక క్లినిక్‌ను ప్రారంభించారు. యెమెన్‌లో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాలంటే స్థానికులు కచ్చితంగా భాగస్వామిగా ఉండాలి. నిమిషకు తలాల్ అబ్దో మాహ్ది అనే వ్యక్తి స్థానిక వ్యాపార భాగస్వామిగా ఉన్నారు. నిమిష కూతురి బాప్టిజం కోసం భారత్‌కు వచ్చినప్పుడు, మాహ్ది కూడా ఆమెతో వచ్చారు. నిమిష ఇంటికి వెళ్ళినప్పుడు తన పెళ్లి ఫోటోలను మాహ్ది దొంగిలించారు. తరువాత నిమిషతో తనకి పెళ్లయినట్లు చిత్రీకరించారు. నిమిషను చిత్రహింసలు పెట్టి, క్లినిక్ ఆదాయం మొత్తం అక్రమంగా తీసేసుకునేవారనే ఆరోపణలు మాహ్ది మీద ఉన్నాయి. మాహ్దికు హానికరమైన మోతాదులో మత్తుమందు ఇచ్చి, తన మృతదేహాన్ని ఛిద్రం చేశారన్న ఆరోపణలు ఎదుర్కొని, 2017లో నిమిష జైలుకు వెళ్లింది.

# జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

(మొదటి పేజీ తరువాయి)
పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, భీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరురంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరురంగారెడ్డి, కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి




చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం.

ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని ట్రైబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం ఉంటుంది. నాగార్జునసాగర్ ఆయకట్టు పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది.

రాయలసీమ లిఫ్ట్ టెండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీకి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో. రాయలసీమ లిఫ్ట్ టెండర్ల ప్రక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# ఆధ్యాత్మిక జీవనంతో పాటు..ప్రకృతి వ్యవసాయం



రాజకీయాల నుంచి తప్పకున్నాక అదే నా ప్రాధాన్యం

హోంమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,జూలై9(వార్త వేదిక సూర్య):** రాజకీయాల నుంచి తప్పుకున్నాక ఆధ్యాత్మికకార్యక్రమాలతో పాటు, ప్రకృతి వ్యవసాయంతో కాలం గడుపుతానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై స్పష్టత ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతో పాటు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు.

గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు.

హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశుసంపద కోసం పనిచేస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.

# రెండు బైక్‌లు ఢీ : వ్యక్తి మృతి

**మోత్కూరు జూలై 09 (వార్తా వేదిక సూర్య)** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామ చెట్ల బావి ఎక్స్ రోడ్డులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్రగాయాలతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే.... గుండాల మండలం వంగాల గ్రామానికి చెందిన చిప్పలపల్లి శంకర్ (50) అనే వ్యక్తి టీ.వీ.ఎస్ ఎక్సెల్ మోపైడ్ పై మోత్కూరు నుండి స్వగ్రామానికి వెళ్తుండగా, అదే సమయంలో గుండాల మండలం నుంచి వస్తున్న వ్యక్తి స్పెండర్ ప్లస్ బైక్‌పై అతివేగంతో టీవీఎస్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శంకర్‌కు త్రీవ గాయాలపాలై అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు సంఘటన స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అతన్ని మొదటగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తరలించి, తదుపరి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలోపు తరలించగా అప్పటికే శంకర్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని మృతుని బంధువులు తెలిపారు. ఈ సంఘటనలో గాయపడిన వ్యక్తి పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జనగామకు తరలించారు. ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే మోత్కూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఈ ప్రమాదంలో వంగాల గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. గ్రామంలో అందర్నీ కలుపు కలుపుకుపోయే శంకర్ ఆకాల మృతి పట్ల పలువురు కన్నీటి పర్యంతమైవుతున్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన కృష్ణంరాజు

**మోటకొండూరు/ వార్తా వేదిక సూర్య:** మోటకొండూరు మండలంలోని అమ్మనబోలులో మరణించిన కానుగుల చంద్రమ్మ అకాల మరణానికి చింతిస్తూ,సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుమారుడు కానుగుల సత్యనారాయణను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బీస బిక్షపతి,యూత్ అధ్యక్షుడు రేగొండ రాంబాబు, మాజీ వార్డ్ మెంబెర్ కోరుటూరి అంజనేయులు, గొర్ల రాజు,కొల కృష్ణ, నర్సింలురంగు మహేష్, వంగ రమేష్, వెంకటేష్, రమేష్, ఆలేటి నర్సింలు,మల్లం కృష్ణ,ఉమేష్, కొలిపాక కృష్ణ,నాగులు,జేమ్మి కిష్టయ్య, సత్తయ్య, రామచంద్రయ్య,కూతటి నర్సయ్య,ఎల్లయ్య, కిష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.



# నమీబియా పర్యటనలో మోడీ

(మొదటి పేజీ తరువాయి)
కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

# ఎరువుల కొరత లేకుండా సహకరిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)
అన్ని జిల్లాలకు యూరియా పంపిణీ చేసేలా చూడాలని సూచించారు. అలాగే, రాష్ట్రంలో యూరియా వినియోగం పెరగడంపైనా నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 202425లో యాసంగిలో యూరియా అమ్మకాలు 21శాతం పెరిగాయన్న ఆయన.. సేంద్రియ సాగు ప్రోత్సాహానికి కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. రైతులను ఈ దిశగా చైతన్యం చేయాలన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా సాగు విస్తీర్ణం పెరగాల్సి ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. అతిగాయూరియా వాడకం కూడా అనర్థాలకు దారితీయగలదన్నారు.

# నమ్మి ఓట్లేస్తే.. సీమకు నీళ్ళు తరలిస్తారా

(మొదటి పేజీ తరువాయి)
పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం

వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకుపోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్‌ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఆ ఎనిమిది మంది ఇక మరణించినట్లే..

(మొదటి పేజీ తరువాయి)
జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# గుజరాత్‌లో ఘోరప్రమాదం : కూలిన వంతెన

(మొదటి పేజీ తరువాయి)
తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కఉఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు



బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

# పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)
విమర్శించారు. బుధవారం ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహారిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

(మొదటి పేజీ తరువాయి)
జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుష్యంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీయూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మిద్నాపూర్ బస్ట్ స్టేషన్‌ను సైతం ముట్టడించారు. బీహార్‌లో అయితే ఏకంగా రైల్వే ట్రాకులపైకి వచ్చి మరీ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆర్జేడీ శ్రేణులు దర్భంగాలో నమో భారత్ రైలును ఆపేశాయి. ఇక, ముంబైలో భారత్ బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణలలో ట్రేడ్ యూనియన్ల బంద్ ప్రభావం అంతగా కనిపించటం లేదు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## బోనాల చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు వనం శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, జూలై 09(వార్త వేదిక సూర్య): మాజీ మంత్రి ఖైరతాబాద్ శాసన సభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు సోమాజిగూడ డివిజన్ పరిధిలోని పలు ఆలయ కమిటీ నేతలకు బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు వనం శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ... బోనాల పండుగ ప్రతి ఒక్కరూ మంచి వాతావరణంలో మంచిగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ వార్డు మెంబర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## గోదావరిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలి

**- నూకల శ్రీనివాస్, ట్రాక్టర్ యూనియన్ ప్రెసిడెంట్ చెన్నూరు**

చెన్నూర్, జూలై 09 (వార్త వేదిక సూర్య): గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలంటూ బుధవారం రోజున చెన్నూరు ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నట్లు యూనియన్ ప్రెసిడెంట్ నూకల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లను పశువుల సంత ఆవరణలో ఉంచి ఆన్లైన్ ఇసుక రవాణాను



సైతం పూర్తిగా నిలిపివేస్తున్నట్లు వారు ప్రకటించారు. ప్రస్తుతం బతుకమ్మ వాగులో ఏర్పాటు చేసిన క్వారీలో ఇసుకలో మట్టి శాతం అధికంగా ఉన్నందున వినియోగ దారులు తమను దూశిస్తున్నారని, పట్టణ సమీపంలోనే గోదావరి నది ఉన్నప్పటికీ, నాణ్యమైన ఇసుక ప్రజలకు అందడం లేదని వారన్నారు. గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు విషయమై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అంద జేశామని, వెంటనే ఆయన స్పందించి గోదావరి నదిలో క్వారీ ఏర్పాటు చేయాలని అప్పటి వరకు ఈ సమ్మె నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

**- ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్**

చెన్నూర్, జూలై 09. (వార్త వేదిక సూర్య): కోటపల్లిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న, ఆశ్రమ పాఠశాల ప్రధానో పాధ్యాయుడిని తక్షణమే సస్పెండ్ చేయాలని, కోరుతూ జిల్లా గిరిజన అభివృద్ధి, సంక్షేమ శాఖ అధికారికి ఐక్య విద్యార్థి సంఘాలుగా ఫిర్యాదు చేశారు. ఈ



సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లా డుతూ.. జిల్లాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల అసభ్య కరంగా, ప్రవర్తిస్తున్న ఘటనలు జరగడం బాధాకరమని, సదరు ప్రధాన ఉపాధ్యా యుడు విద్యార్థులను అందంగా ఉన్నారంటూ, మాట్లాడటం వారిని తాకరాని, చోట తాకడం లాంటి పనులు చేస్తూ విద్యార్థులను, మానసికంగా శారీరకంగా, ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, వెంటనే సదరు ఉపాధ్యాయుడి పై పోక్సోచట్టం కింద కేసు నమోదు. చేసి విధులను నుండి శాశ్వతంగా తొలగించాలని, ఐక్య విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మరియు పాలనాధికారి స్పందించి. బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళ ప్రధాన ఉపాధ్యాయురాల్లను నియమించాలని, తద్వారా మాత్రమే ఆశ్రమ పాఠశాలలపై విద్యార్థులు తల్లిదండ్రులకు ఉన్నటువంటి అపోహలు తోలుగు తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, జుమ్మిడి గోపాల్, బచ్చల అభిరామ్, వడ్లకొండ సంజయ్, పూరేళ్ళ నితీష్, సమ్మయ్య నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా నేతృత్వానికి ప్రతీకగా రూపా రెడ్డి ముందుండి పోరాటానికి పిలుపు

మైలర్‌దేవ్‌పల్లి,జూలై 9(వార్త వేదిక సూర్య): మణికొండలో రైలు రోకో కార్యక్రమానికి వాల్ పోస్టర్ విడుదల మణికొండ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షు రాలు రూపా రెడ్డి ఆధ్వర్యంలో జులై 17న జరగనున్న రైలు రోకో కార్యక్రమానికి మద్దతుగా వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న రైలు రోకో ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రూపా రెడ్డి మాట్లాడుతూ... ఇది కేవలం ఒక ఉద్యమం కాదని, తమ హక్కుల పరిరక్షణ కోసం గళమెత్తే కార్యక్రమం అని అన్నారు. ఎమ్మెల్సీ కవిత చేస్తున్న పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, మణికొండ నుంచి తమ గళం వినిపించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.




ఇలాంటి ఉద్యమాలు సమాజంలో మార్పు తీసుకురావడానికి మార్గాన్ని చూపుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. అన్ని మహిళా సంఘాలు, యువత, ప్రజా సంఘాలుపెద్దఎత్తున పాల్గొని రైలు రోకోను విజయవంతం చేయాలని రూపారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పర అశోక్, అజయ్ కుమార్ గౌడ్, సంధ్య, గీత, అనూష, జయలక్ష్మి, రమ్య, రాణి, రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబుల్ రెడ్డి నగర్ బీభత్సం

**డ్రైనేజ్, రోడ్లు, దోమలతో జనం ఆందోళన**

**డెంగ్యూ, మలేరియాకు ఆహ్వానం పలికే వాతావరణం**

**ప్రజల ఆరోగ్యం అడుగంటిన స్థితి**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 9(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ నగర శివార్లలో ఉన్న బాబుల్ రెడ్డి నగర్ కాలనీ ప్రజలు బహుళ సమస్యలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్థంగా మారి, రోడ్ల స్థితి అధ్వానంగా ఉండటంతో పాటు దోమల బెడద మరింత పెరిగి, ప్రజారోగ్యాన్ని సవాల్ చేస్తోంది. వర్షాలు పడిన ప్రతిసారీ కాలనీలో డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతోంది. చాలా చోట్ల మురుగు నీరు రోడ్లపైకి వచ్చి పారుతున్న దృశ్యాలు చూడవచ్చు. పైగా ఈ డ్రైనేజీ సమస్య వలన ప్రాథమికంగా స్కూల్ విద్యార్థులు, వృద్ధులు, మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నో దఫాలు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, శాశ్వత పరిష్కారం కనిపించడం లేదు.

బాబుల్ రెడ్డి నగర్ రహదారుల స్థితి దారుణంగా ఉంది. ప్రధాన రహదారుల్లోనూ కూడా గుంతలు, పగుళ్లు కనిపించకమానవు. వర్షా కాలంలో ఇవి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ద్విచక్ర వాహన దారులు నిరంతరం ప్రమాదాల భయంతో జీవిస్తున్నారు. రాత్రి సమయంలో వీధి దీపాలు సరిగా పనిచేయకపోవడం వల్ల ప్రమాదాలు మరింత పెరిగిపోతున్నాయి. డ్రైనేజీ నీరు నిలిచిపోయిన



ప్రాంతాల్లో దోమల పెంపకం ఎక్కువైంది. ఇది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతోంది. చిన్న పిల్లలు ఎక్కువగా బారుతున్న సంఘటనలు స్థానికంగా వినిపిస్తున్నాయి. పురపాలక అధికారులు మోస్కిటో కంట్రోల్ చర్యలు తగిన విధంగా తీసుకోవడం లేదు అన్నది స్థానికుల ఆవేదన. స్థానికులు పలుమార్లు



స్పందించినప్పటికీ, నూతన డ్రైనేజీ నిర్మాణం, రోడ్ల మరమ్మతులు ఇంకా ఆమోదం పొందలేదని అంటున్నారు. ప్రజలు అధికారులను గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని, తమ కాలనీకి శుభ్రత, ఆరోగ్యం, భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు సహాయం చేయడం మనందరి బాధ్యత

**పేదవారి కష్టాలను మనం పంచుకోవాలి.**

**సలహాదారులు గద్దె యాదగిరి, అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 9(వార్త వేదిక సూర్య): అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా తోడుగా నిలవడం అనేది మన సామాజిక బాధ్యత అని మార్కండేయ నగర్ శ్రీ సత్యసాయి పొదుపు సంఘం వ్యవస్థాపకులు గద్దె యాదగిరి అన్నారు. బుధవారం, సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ సమక్షంలో, అనారోగ్యంతో బాధపడుతున్న స్థానిక నివాసితుడు పవన్‌కు రూ.30 వేయిలు ఆర్థిక సహాయం అందజేశారు.పవన్ గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న విషయం గద్దె యాదగిరికి తెలిసిన వెంటనే, సంఘం ద్వారా అతనికి సహాయం అందించాలని ముందుకొచ్చారు అని అన్నారు. ఈ సందర్భంగా సంఘం సలహా దారులు గద్దె యాదగిరి మాట్లాడుతూ...



సామాజిక బాధ్యతగా, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు సహాయం చేయడం మనందరి బాధ్యత. పేదవారి కష్టాలను మనం పంచుకోవాలి. మన సంఘం ద్వారా ఎవరైనా అవసరంలో ఉన్నప్పుడు, ముందుకు వచ్చేందుకు నేను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు. ఒకరి కష్టాన్ని తాము గుర్తించి, మన వంతు సహాయం చేయగలిగితే అదే మానవత్వం. పవన్ ఆరోగ్యంగా బతకాలి, ఆయనకు ఈ సహాయం కొంత ఊరట కలిగిస్తుందని ఆశిస్తున్నాను. ఈ మార్గంలో మరెన్నోమందికి మేము తోడుగా నిలవాలనుకుంటున్నాం, అన్నారు.సంఘ అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ మాట్లాడుతూ... మన సత్యసాయి పొదుపు సంఘం ఎప్పుడూ పేదవారి పక్కన ఉంటుంది. ఎవరైనా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా, అనారోగ్యంతో బాధపడుతుంటే, మేము మౌనంగా కూర్చుండము. ఇది ఒక్క వ్యక్తికి సహాయం మాత్రమే కాదు, మన సమాజానికి ఒక సందేశం మానవత్వం ఇంకా మనలో ఉందని చూపించే సందర్భం, అన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ దేవాలయ కమిటీ అధ్యక్షులు గద్దె కృష్ణ, మార్కండేయ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడమ్ రమేష్, సత్యసాయి పూజ సంఘం ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్, సంఘం సభ్యులు కంది అశోక్, తీరాందాస్ నరేందర్, గంజి ధనుంజయ్, బి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోటే బీజేపీ, మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పితాం

- దేశ భక్తి పేరుతో దేశాన్ని లూటీ చేస్తున్న బీజేపీ
- కార్మిక వర్గాన్ని బలి పశువులుగా చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పోటా, పోటీ
- కార్మికుల కడుపు కొట్టి కార్పొరేట్లను మేపే కుట్ర బీజేపీది
- మోడీ, కాంగ్రెస్, రేవంత్ రెడ్డి సర్కార్ల దారీ ఒక్కటే
- 10 గంటల పని దినాలు జీవో నెంబర్ 282 ఉపసంహరించుకోవాలి

చెన్నూర్, జూలై 09. (వార్త వేదిక సూర్య) : బరితెగించిన బీజేపీ, మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ రోజు దేశవ్యాప్త జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా చెన్నూరులో సమ్మె నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా రావి చెట్టు నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. ఈ సమ్మెకు మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి హాజరై మాట్లాడుతూ.. మోడీ పాలలో గత 10ఏండ్లు గా స్వదేశీ, విదేశీ పరిశ్రమక వేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ ల ను తెచ్చిందని, ఎనిమిది గం.లు పని దినాన్ని 10 గంటలు పెంచి పని భారాన్ని పెంచింది. యూనియన్లు



పెట్టుకునే హక్కును కూడ లేకుండా చేసింది. కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను, న్యాయస్థానాల తీర్పును చెత్త బుట్టలు పడేస్తున్నారని విమర్శించారు. కార్మిక సంక్షేమం, భద్రత, ఉపాధి ఉద్యోగ రక్షణ లేకుండా పోతుందన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోయి పేదవాడు మరింత పేదవానిగా కావడానికి కారణం ప్రభుత్వాల విధానాలని, కార్మిక వర్గంతో పాటు రైతులు వ్యవసాయ కార్మికులు సామాన్య ప్రజలు సైతం దోపిడికి గురవుతున్నరని, దీంతో పాటు పాలకవర్గాలు కులం, మతం, ప్రాంతం, లింగం, జాతి, భాష తదితర భావోద్వేగాలను ఉపయోగించుకుంటూ కార్మిక వర్గా ఐక్యతను విచ్చినం చేస్తూ ఆర్థిక ప్రయోజనాలతో పాటు రాజకీయ ప్రజలను పొందుతున్నారని, కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల వల్ల శ్రామికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, దేశ రైతంగం ఏడాదికి పైగా చేసిన సమరశీల పోరాటానికి తలొగ్గి మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దుచేసి దొడ్డిదారిలో ఏకపక్షంగా అమలు చేస్తున్నారని, కార్మిక చట్టాలు రద్దుచేసి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేస్తున్నారని, హక్కులను హరిస్తూన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడంకి చందు సిపిఎం చెన్నూర్ ఏరియా కార్యదర్శి, ఎర్మ పున్నం ఆదివాసి సంఘం జిల్లా కార్యదర్శి, పాయిరాల రాములు రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి, కావేరి రవి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, కరిమా, సమ్మక్క, సరిత, మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం ఏరియా నాయకులు, శారద, పద్మ, ప్రవీణ అంగన్వాడి యూనియన్ ఏరియా నాయకులు, సరోజ, లక్ష్మి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, సురేష్, ఐకెపి వివో ఏల సంఘం నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు, బండరి రాజేశ్వరి, నాగజ్యోతి మహిళా సంఘం నాయకురాలు, ఆదివాసి శ్రావణ్, సమ్మక్క, బుధక్క ఆదివాసి సంఘం నాయకులు, రమాదేవి, సరిత యువజన సంఘం నాయకులు,కుమార్ అనిల్, కేవీపీఎస్ నాయకులు, నాగేష్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కంపల చంద్రన్న మత్స్యకారుల సంఘం నాయకులు, సిడం రమేష్ ఆదివాసి యువజన సంఘం నాయకులు, తిరుపతి రైతు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ప్రధాన లక్ష్యం మహిళల ఆర్థికాభివృద్ధి

**- ఆర్‌పీ కీలుగు హేమలత**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 9(వార్త వేదిక సూర్య): మహిళల ఆర్థికాభివృద్ధే మహిళా సమాఖ్యల ప్రధాన లక్ష్యమని ఆర్‌పీ కీలుగు హేమలత స్పష్టం చేశారు. మంగళవారం బాబుల్ రెడ్డి నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఇందిరా మహిళాశక్తి తెలంగాణ సంబరాలు కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. బాబుల్ రెడ్డి నగర్ -2 సమాఖ్యకు చెందిన సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రార్థన గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా, నూతన మహిళా సంఘాల ఏర్పాటు, మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల లభ్యత, ప్రమాద బీమా, లోన్ బీమాలపై అవగాహన కల్పించారు. గ్రూప్ యాక్టివిటీల ప్రాధాన్యత, వ్యక్తిగత అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే విద్యా మరియు అక్షరాస్యతపై ఉల్లాస్ సమాజం తలపెట్టిన లక్ష్యాలు, టాస్ (తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ) ద్వారా విద్యావకాశాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. అదనంగా, డెంగీ, మలేరియా నివారణపై అవగాహన, మరియు వికలాంగులు, వృద్ధులు, థర్డ్ జెండర్ వారికి ప్రత్యేక సంఘాల ఏర్పాటు వంటి సామాజిక అంశాలపై కూడా దృష్టి సారించారు. ఈ సమావేశం మహిళా శక్తి ఉద్యమానికి మరింత బలాన్ని ఇస్తుందని, మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి ఈ అంశాలు మార్గదర్శకంగా ఉంటాయని హేమలత పేర్కొన్నారు. సంఘాల్లో కొత్త సభ్యులను చేర్చడంపై సంఘాలకు అవగాహన కల్పించారు. బ్యాంకు, శ్రీనిధి లోన్ తీసుకొని మరణించిన సభ్యురాలి కుటుంబాలకు లోన్ బీమా వర్తిస్తుందని ఆమె తెలిపారు. అదేవిధంగా, సంఘం సభ్యులు లోన్ తీసుకొని ప్రమాద



వశాత్తు మృతి చెందితే, 18 ఏళ్ల నుంచి 60 సంవత్సరాల వరకు ఆ సభ్యురాలి కుటుంబానికి రూ. 10 లక్షల బీమా వర్తిస్తుందని హేమలత వెల్లడించారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు ఆకుల జ్యోతి, ఉపాధ్యక్షురాలు పద్మ, కోశాధికారి అంజు, ఉపాధ్యక్షురాలు విజయ లక్ష్మి, ఉప కార్యదర్శి శోభ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం బహుళ సంఘాల సమ్మె

**- ఏఐటీయూసీ నేతృత్వంలో రాజేంద్రనగర్‌లో భారీ ర్యాలీ**

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 9(వార్త వేదిక సూర్య): దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా, రాజేంద్రనగర్‌లో ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో అరంఘర్ చౌరస్తాలో ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ...కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నలుగురు కార్మిక కోడ్లు, భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) చట్టాలు కార్మిక వర్గ హక్కులకు తీవ్రమైన ప్రమాదమని అన్నారు. 8 గంటల పనిదినం, కనీస వేతనం, సంఘాల హక్కు అన్నీ తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 111 ప్రకారం సంఘటిత పోరాటాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం, కార్మికులపై జైలుశిక్షలు విధించడం ప్రజాస్వామ్యంపై దాడి అని ఆయన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా రూ.26 వేయిల కనీస




వేతనం, ఔట్‌సోర్సింగ్, ఆశా, అంగన్వాడి కార్మికుల రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహణ వంటి డిమాండ్ల సాధనకై సమ్మె నిర్వహించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చెన్నయ్య, మండల అధ్యక్షులు జి. సాయిలు, ఏ. రాజు, శానిటేషన్ వర్కర్లు, ఇతర నాయకులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న
# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏఐటీయుసి, సిఐటియు

**సంస్థాన్ నారాయణపురం, జూలై 09 (వార్త వేదిక సూర్య):**
సార్వత్రిక సమ్మె కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో ఏఐటీయూసీ సిఐటియుకు మద్దతుగా సిపిఐ సిపిఐ ఎం నాయకులు పాల్గొని మాట్లాడుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య ఏఐటియుసి మండల కన్వీనర్ చిలువేరు అంజయ్య సిఐటియు నాయకులు దోనూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ

కార్మికులకు కనీస వేతనాలు 26 వేలకు పెంచి అసంఘటిత కార్మికులను రెగ్యులరేషన్ చేసి వారి యొక్క భవిష్యత్తును కాపాడవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉంది కార్మికుల పైన పని భారం పెంచుతూ. రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల వరకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం 12 గంటల వరకు పెంచుతూ కార్మికుల పొట్టలు కొడుతుందని తెలిపారు. కార్మికులు. చేసిన పనికి శ్రమ ఫలితంగా ప్రభుత్వం నుండి వచ్చే జీతాలను సక్రమంగా ఇవ్వ కుండా నెలల కొద్ది కాలయాపన చేస్తూ శ్రమకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు కార్మికులు లేనిదే గ్రామ పంచాయతీ గానీ మున్సిపాలిటీలు కానీ అన్ని రంగాల సంస్థలలో పనిచేయకపోయిన ట్లయితే ఎక్కడికక్కడే నిలిచిపోతాయి. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి యొక్క శ్రమను గుర్తించి రెగ్యులరేషన్ వారి జీవితాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. గ్రామపంచాయతీ కార్మికులు భవన కార్మికులు రైతు



సంఘం . చేనేత కార్మిక సంఘం గీతా కార్మిక సంఘాం సంఘం అంగన్వాడి ఆధ్వర్యంలో పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్తూ డప్పు వాయిద్యాల మధ్యన ఆటపాటలతో అలరించిన ప్రజా నాట్యం మండలి కళారూపాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. శ్రమని దోపిడీ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సరైన గుణపాఠం చెప్పే రోజులు ఆసన్నమైనయని అన్నారు.

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రపంచీకరణ ప్రైవేటీకరణ పేర్లతో ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక. ఆదాయాలను వనరులను చూపే ఎల్ఐసి ఆర్టీసీ సింగరేణి పోస్ట్ ఆఫీస్. వ్యవసాయానికి సంబంధించిన యంత్రాలుపై జిఎస్టి రద్దు చేయాలి కార్మికుల పెన్షన్‌తో పాటు సమగ్ర సామాజిక భద్రత కల్పించి అందర్నీ భాగస్వామ్యం చేయాలి. ఇతర సంస్థలను ఆదానీ అంబానీలకు కట్టు పెడుతున్నారని ఆరోపించారు

దేశంలో కార్మిక వ్యవస్థను కనుమరుగయ్యే ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక తహసిల్దారి గారికి వినతి పత్రం సమర్పి ంచడం ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఐఎం మద్దతుతో ఏఐటియుసి సిఐటియు నాయకులు పాల్గొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ రైతు సంఘం మండల అధ్యక్షులు భీమనపల్లి గాలయ్య ప్రధాన కార్యదర్శి పల్లె మల్లారెడ్డి గీత కార్మిక సంఘం నాయకులు పందుల యాదగిరి వీరమల్ల యాదయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం మంచాల సైదులు జనగాం శంకరయ్య దుబ్బాక సంజీవ.బక్కతట్ల లింగస్వామి గ్రామపంచాయతీ కార్మిక సంఘం లోడ యాదయ్య చేనేత కార్మిక సంఘం నాయకులు సూరపల్లి జనార్దన్ కర్నాటి మారయ్య మాజీ సింగల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య సర్వి నర్సింహ మంచాల గాలయ్య సిఐటియు నాయకులు. గుంటోజు శ్రీనివాస్ చారి సిపిఐఎం మండల కార్యదర్శి దొడ్డ యాదిరెడ్డి దొంతగోని పెద్దలు కొమ్ము మల్లేష్ గాజుల అంజయ్య ప్రజానాట్య మండలి మండల ఉపాధ్యక్షులు నరసింహ సుదర్శన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జూలై 09 (వార్త వేదిక సూర్య):**
మండలంలోని దేశ్ ముఖి, పిల్లాయిపల్లి, జగత్‌పల్లి, పెద్ద గూడెం, పోచంపల్లి లో హెచ్ఎండిఏ, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులతో పలు అభివృద్ధి పనులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. పోచంపల్లి పట్టణంలో ఐదో వార్డులో పార్కు నిర్మాణానికి శంకు స్థాపన, వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు . విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. 13 వార్డులో వాటర్ ప్లాంట్లు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈనెల 14 నుంచి కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానున్నదని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో కొత్తగా 30 వేల కొత్త సభ్యులను రేషన్ కార్డులో యాడ్ చేయడం జరిగిందని అన్నారు . మొక్కలు విరివిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. రాబోయే తరాలకు పచ్చదనం అందించాలంటే ప్రతి ఇంటికి రెండు మొక్కలు నాటి సంరక్షించాలని వన మహోత్సవాన్ని మహా ఉద్యమంలో చేపట్టాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు శంకుస్థాపన, దేశంలోనే ప్రథమంగా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం చేపట్టామని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర రావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి , ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్, డీఎఫ్ఓ పద్మజ రాణి, పబ్లిక్ హెల్త్ డి ఈ మనో హర, డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ , జిల్లా నాయకులు తడక వెంకటేష్ , సామ మధుసూదన్ రెడ్డి , పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి , మార్కెట్ డైరెక్టర్లు సుర్వి వెంకటేష్, మద్ది అంజిరెడ్డి,



లాలయ్య, నాయకులు తడక రమేష్, కొట్టం కరుణాకర్ రెడ్డి, కాసుల అంజయ్య , ఫకీరు మల్లారెడ్డి , కందాల యాదిరెడ్డి , ఫకీర్ నర్సిరెడ్డి , బండారు ప్రకాష్ రెడ్డి ,పడాల సతీష్ చారి , గుని గంటి రమేష్, గుడిసె భూషణ్ గౌడ్, దాసర్ల జంగయ్య, గుండాల రాజారాం , కనమోని శంకర్, తోట బాబు , సీత సుధాకర్, మెరుగు యతీనందం ,గునిగంటి వెంకటేష్, కీర్తి సంజీవ, కుక్క కుమార్, భోగ నరసింహ , తదితరులు పాల్గొన్నారు.

# జీవో 282 వెంటనే రద్దు చేయాలి : వామపక్ష కార్మిక సంఘాలు

**ఆత్మకూరు (ఎం), జూలై 09 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోనీ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేడు సార్వత్రిక సమ్మెలో వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల మరియు వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ ..దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా 44 కోట్ల మంది కార్మికులు బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సార్వత్రిక సమ్మె చేస్తున్నారని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని, అధిక ధరలు తగ్గించాలని, ఉపాధి హామీ చట్టం రక్షణకు, మహిళలపై జరుగుతున్న దాడులు ఆపాలని డిమాండ్ చేస్తూ అన్ని వర్గాల ప్రజలు సమ్మెలో భాగస్వామ్యం



కావాలని,వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ శక్తులను తీసుకు రావడం కోసం మోడీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిం దని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత సంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలనీ వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరను కల్పించాలని 282 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో దేశాన్ని కాపాడేందుకు కార్మికులు, కర్షకులు ఏకమై పోరాటాల నిర్వహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, రచ్చ గోవర్ధన్, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ , సీపీఐ మండల సహాయ కార్యదర్శి మహ్మద్ నయీమ్, సిఐటియు మండల అధ్యక్షులు కూరెల్ల కిష్టయ్య, గౌరవ అధ్యక్షులు నోముల స్వామి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు కసరబోయిన సత్తయ్య ,ఉపాధ్యక్షులు లోడి నాగరాజు, రాచమల్ల సత్తయ్య, రైతు సంఘం నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, జక్క దయాకర్ రెడ్డి, జల్లి రాములు , రేగటి శ్రీను, ఇంద్రవెల్లి జ్ఞానేశ్వర్, వేముల లక్ష్మి , కందడి వెంకట్ రెడ్డి, గుణబోయిన స్వామీ, జంగ రవి కోళ్ల మత్స్యగిరి మజ్జిగ రమేష్, మేడే యాదమ్మ, భారతమ్మ, పుష్ప, లలిత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం, సిఐటియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె

**రామన్నపేట,జూలై 09 (వార్త వేదిక సూర్య):**
స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నిరంకుశ చట్టాల రద్దుకై కార్మిక లోకమంతా తిరగబడాలని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా రామన్నపేట సిపిఎం సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమ్మె కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చే విధంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోట్లుగా రూపొందించి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమను దోచుకోవాలన్న కుట్ర చేస్తుందని అన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అనేక కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర పోరాటాన్ని తల పించేలా కోట్లాదిమంది కార్మికులు సమ్మెలో పాల్గొనడం జరుగు తుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అసంఘటిత కార్మికులకు కనీస




వేతనం 26,000 ఇవ్వకుండా,ఆరోగ్య భద్రత కల్పించకుండా కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమంటూ వట్టి మాటలు చెబుతూ కార్మికులకు రాజ్యాంగబద్ధంగా మేలు చేసే చట్టాలను నిర్వీర్యం చేసి ఆదాని అంబానీలకు లబ్ధి చేకూర్చే కోడ్ ను తీసుకు రావడం హేయమైన చర్య అని, బిజెపి ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నిరంకుశ చట్టాలను తెలంగాణ రాష్ట్రంలో 8 గంటల పని విధానానికి స్వస్తి చెప్పి 10 గంటల పని విధానానికి రేవంత్ ప్రభుత్వం ఆజ్యం పోయడం తగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజల వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల కార్మికులు ప్రజలు భాగస్వామ్యమై సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంక టేశం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్,బావండ్లపల్లి బాలరాజు,మీర్ ఖాజా అలీ,నాగటి ఉపేందర్, మేడి గణేష్, తొలుపునూరి శ్రీనివాస్,ఆవనగంటి నాగేష్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బందెల బిక్షం, నకిరేకంటి రాము, అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు గురుకు లలిత, గ్రామపంచాయతీ కార్మికుల మహిళా కన్వీనర్ మంచాల రేణుక, నాయకులు గాదె కృష్ణ,మునికుంట్ల లెనిన్, గంటెపాక శివకుమార్,పుట్టల ఉదయ్ కుమార్,శానగొండ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను పరిరక్షించాలి : సిఐటియు

### 4 లేబర్ కోడ్‌ను రద్దు చెయ్యాలి

**గట్టుప్పల, జూలై 09 (వార్త వేదిక సూర్య):**
దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆదానికి కార్పొరేట్ సంస్థలకు కారు చౌక గా అప్పజెప్పి, కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా, దశాబ్దాల నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడానికి నిరసనగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గట్టుప్పల మండల కేంద్రంలో కార్మికులతో కలిసి సమ్మె నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం, ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, చేనేత జిల్లా నాయకులు కర్నాటి మల్లేశం, కర్నాటి వెంకటేశం,




డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కట్ట లింగస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్నాటి సుధాకర్ రావుల నరసింహ, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఖమ్మం రాములు రైతు సంఘం నాయకులు,ముసుకు బుచ్చిరెడ్డి, సంఘం గౌర్ల కాపుర నాయకులు అచ్చిని శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, టీ సైదులు, మైనార్టీ నాయకులు ఎండి రబ్బాని, గీత కార్మిక సంఘం నాయకులు పెదగాని నరసింహ, హమాలే వర్కర్ యూనియన్ నాయకులు దుబ్బాక శంకరయ్య, ఆశా వర్కర్ యూనియన్ నాయ కురాలు విడం వేదవతి, భీమగాని రాణి, భవాని, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏర్పుల సైదులు, కురుమూర్తి అంజమ్మ, కిన్నెర భారతమ్మ, సిఐటియు, నాయకులు పసుపుల, చెన్నయ్య బొబ్బలి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.





## మామిడి సంపతయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- పూర్వ వి.ఆర్.ఏ. రాష్ట్ర కన్వీనర్ వీరన్న**

**మోత్కూరు, జూలై 09 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామ పూర్వ వి.ఆర్.ఏ. ప్రస్తుతం జనగామ జిల్లా కేంద్రంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో హెల్పర్‌గా పని చేస్తూ బుధవారం నాడు ఆకస్మికంగా మృత్తి చెందిన మామిడి సంపతయ్య మృతి పట్ల పూర్వ వి.ఆర్.ఏ. రాష్ట్ర కన్వీనర్ దాసరి వీరన్న ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన సంపతయ్య కుటుంబానికి రాష్ట్ర, ప్రభుత్వం సంపతయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని వీరన్న కోరారు. అనంతరం సంపతయ్య అంత్య క్రియలలో పూర్వ వి.ఆర్. ఏ.జిల్లా నాయకులు ఈడుల బాలస్వామి, దొంతి యాదగిరి, వెండి నర్సింహ్మా, గొడుగు మత్స్యగిరి, ఆర్.కిష్టయ్య, ఈ.అండాలు, పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యపై బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలు అవాస్తవం

**మోత్కూరు, జూలై 09 (వార్త వేదిక సూర్య):** బీర్ల ఐలయ్యపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన



మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై మతిభ్రమించి సోషల్ మీడియాలో మెసేజ్లు, వీడియోలు పెట్టడం సరికాదని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి అనేకమంది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారని, ఆడబిడ్డ పిల్లలకు ఆర్థిక సహాయం అందజేశారని అన్నారు. పిల్లల చదువుల కోసం అనేకమంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసిన ఘనత ఆయనదని అన్నారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ అందజేశారని అన్నారు. ఆలేరులో 10 సంవత్సరాలు అగ్రకులాల ఎమ్మెల్యే ఉంటే ఏనాడూ వారిని ప్రశ్నించలేదు కానీ ఓబీసీ నాయకుడు సేవలు చేస్తుంటే ఓర్వలేక అతనిపై అనేక అసత్య ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ఇంకొక్కసారి ఐలయ్యపై అణుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. ఈ కాంగ్రెస్ నాయకులు నరేందర్, జహంగీర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, జూలై 09 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కాశవాడ కాలనీకి చెందిన షేక్ నాగుల్ మీరా అలియాస్ (సలీం) ఇటీవల ప్రమాదవశాత్తు బండ (గుండు) మీద పడి ఆ కల మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. నిరుపేద కుటుంబానికి చెందిన నాగుల్ మీరా కుటుంబానికి ఆదుకోవడానికి మండలంలోని పాటిమాట్ల గ్రామానికి చెందిన



బూడిద అంజమ్మ ఫౌండేషన్ చైర్మన్ బూడిద ప్రవీణ్ ముందు కొచ్చి, బాధితుల కుటుంబ సభ్యుల సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడంతోపాటు 50 కేజీలు బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జంగ సురేష్, వాటం మహేందర్, మోత్కూరు రాజు, బచ్చలకూర సాగర్, షేక్ సయ్యద్, షేక్ ఇమామ్, షేక్ వలి తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 09/07/2025, బుధవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 11,90,766/-**

**శ్రీ స్వామి వారికి 360 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 18,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 51,550/- |
| కైంకర్యములు | - | 2700/- |
| సుప్రభాతం. | - | 4,800/- |
| బ్రేక్ దర్శనం. | - | 80,400/- |
| వ్రతాలు | - | 24,000/- |
| వాహన పూజలు | - | 8,800/- |
| VIP దర్శనం | - | 1,50,000/- |
| ప్రచారశాఖ | - | 8,550/- |
| పాతగుట్ట | - | 6620/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,59,000/- |
| యాదఋషి నిలయం | - | 36,386/- |
| సువర్ణ పుష్పార్చన | - | 30,600/- |
| శివాలయం | - | 7000/- |
| శాశ్వత పూజలు | - | 30,000/- |
| పుష్కరిణి | - | 500/- |
| ప్రసాదవిక్రయం | - | 5,03,990/- |
| లాకర్స్ | - | 280/- |
| అన్నదానం | - | 18,090/- |
| ప్రసాద వితరణ | - | 2,000/- |
| గోశాల | - | 41,645/- |
| ఇతరములు | - | ---- |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట,జూలై 09 (వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని సిరిపురం, కొమ్మాయిగూడెం,రామన్నపేట మండల కేంద్రం,దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ, ఎన్నారం, కుంకుడుపాముల గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు కట్టించాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల నేరవేరుతుంది అని అన్నారు. గడిచిన ప్రభుత్వంలో ఇండ్లు కట్టించలేదు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలు లేవు ప్రతి పేద వారికి మేలు చేయడమే లక్ష్యం. ముఖ్యమంత్రికి మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు.

## దోమల నివారణకై ఫాగింగ్..

**మోత్కూరు, జూలై 09 (వార్త వేదిక సూర్య):** సీజన్ వ్యాధులలో భాగంగా మున్సిపల్ కేంద్రంలో 11వ, వార్డులోని అన్ని వీదులలో దోమల మందు పిచికారీ"ని బుధవారం నాడు మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో దోమల పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కె.సతీష్ కుమార్ మాట్లాడుతూ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఉన్నా అన్ని వార్డులలో దోమల పిచికారీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ వీరస్వామి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమావేశానికి హాజరైన మోత్కూరు నాయకులు

**మోత్కూరు, జూలై 09 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ భువనగిరి జిల్లా కేంద్రంలో 14వ అంతర్జాతీయ వయోజకుల వేధింపుల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు మోత్కూరు మండల




సీనియర్ సిటిజన్ పక్షాన మోత్కూరు మండల సీనియర్ సిటిజన్ నాయకులు సూరారం భాస్కరాచారి, అవిశెట్టి ఆవిలిమల్లు, యమగాని బుగ్గయ్య, తొగిటి మనోరా చారి అండెం సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వృద్ధాప్య తల్లిదండ్రులను తమ కుమారులు కుమార్తెలు ప్రేమ అభిమానంగా చూసుకోవాలని కోరారు.

## శ్రమశక్తి అవార్డులు ఇవ్వడం అభినందనీయం

### ప్రముఖ జానపద సినీగేయ రచయిత వరంగల్ శ్రీనివాస్.

**మోత్కూరు, జూలై 09 (వార్త వేదిక సూర్య):**శ్రమ శక్తిని గుర్తించి రాష్ట్రస్థాయి అవార్డు ఇవ్వడం అభినందనీయమని ప్రముఖ జానపద సినీగేయ రచయిత వరంగల్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం నాడు ప్రముఖ సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ తన పితృమూర్తి దివంగత దొంతోజు బ్రహ్మచారి స్మారకార్థం ఇస్తున్న శ్రమశక్తి అవార్డు ప్రదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందుకు చెందిన చిట్టోజు స్వర్ణకు అవార్డును ప్రధానం



చేశారు.ఈ సందర్భంగా అభినయ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రమజీవి మా నాన్నకు నిజమైన వారసుడని అన్నారు. బ్రహ్మచారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే ఈ అవార్డును ఇస్తున్నామని తెలిపారు.అవార్డు గ్రహీత నిజమైన శ్రమజీవి శ్రమను రైతులకు అంకితం చేసి రైతులకు ఉపయోగపడే కల్టివేటర్ కనిపెట్టిన స్వర్ణ గారికి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా బ్రహ్మచారి గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కళాసమితి ఉపాధ్యక్షులు దొంతోజు సతీష్ చారి అధ్యక్షతన కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి నర్సింహ్మా రెడ్డి మోత్కూరు మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్ మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్ రెడ్డి గేయ రచయిత కోదారి శ్రీనివాస్ ప్రజాభారతి అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు సీనియర్ జర్నలిస్టు ఎస్.ఎన్ .చారి అభినయ క్రియేషన్స్ ఇంచార్జ్ గుంటి దేవా శ్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ కాంబోజు మహేందర్ జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు సూరోజు భాస్కరాచారి ప్రజాభారతి ప్రతినిధులు మర్రి జయశ్రీ ,బోళ్ల హనుమంత్ , బయ్యని వెంకటేశ్వర్లు, గాదె వెంకటేశ్వర్లు, రాంప్రసాద్ ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు గుండగోని రామచంద్రు గౌడ్ ,బయ్యని పిచ్చయ్య, కవి ఉపాధ్యాయుడు జిల్లేపల్లి జానయ్య , మరియన్న దొంతోజు బ్రహ్మచారి కుమారులు అభినయ శ్రీనివాస్, రాజు ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం

### చేడే చంద్రయ్య సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు




**మోత్కూరు(అడ్డగూడూరు), జూలై 09 (వార్త వేదిక సూర్య):** కేంద్ర కార్మిక సంఘాలు బుధవారం నాడు తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం అయ్యిందని, కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య పిలుపునిచ్చారు. దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏఐటియుసి ఆశా వర్కర్స్ కార్మికుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా, పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగాయన్నారు. మరొక వైపు, కార్పొరేట్ కుటుంబాల ఆస్తులు, సంపద ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయని, ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు కార్మిక లేబర్ కోడ్‌లను అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.. కార్మికులు పోరాడి, అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ రద్దు చేయడానికి నరేంద్రమోడీ ప్రభుత్వం కుయుక్తులు పన్నారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు తీర్పులనూ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలన్నిటినీ భూస్థాపితం చేయడమే పనిగా మోడీ ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్ మాట్లాడుతూ కార్మిక కోడ్ లు అమలులోకి వస్తే ఎనిమిది గంటల పనిదినం, కనీస వేతనాలు, సామాజిక భద్రత, సంఘం పెట్టుకునే హక్కు సంఘాల రిజిస్ట్రేషన్లు-గుర్తింపు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ఆందోళనలు చేసే హక్కులన్నీ తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కార్మిక వర్గ హక్కులపై జరుగుతున్న దాడిని ప్రజలంతా ప్రజాస్వామ్యం పై దాడిగా భావించాలన్నారు. బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) చట్టాలను పౌర హక్కులపై దాడికి ప్రయోగిస్తున్నారని. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 111 ప్రకారం, కార్మికులు సంఘటితంగా తమ హక్కులను డిమాండ్ చేస్తే, దాన్ని సంఘటిత నేరంగా పరిగణించి, తీవ్రమైన జైలుశిక్షలు, పెనాల్టీలు విధిస్తున్నారని శాంతి కుమార్ ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వ ఈ చర్యలన్నీ కార్పొరేట్లు అంబానీ, ఆదానీల ప్రయోజనాల కోసమే,చట్టాల సంస్కరణలు తీసుకు వస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు కార్మిక కోడ్ల రద్దుతో పాటు, రూ. 26,000 కనీస వేతనం, 8గంటల పనిదినం, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ , ఆశా, అంగన్వాడి తదితర స్కీం వర్కర్స్ రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహణ, మరికొన్ని ముఖ్యంగా ఆశా వర్కర్స్ 18,000 ఫిక్స్ వేతనం కల్పించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద బీమా కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించాలని డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె జరిగిందన్నారు..

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్,నాయకులు చెడిపల్లి రవీందర్, ఏఐటియుసి నాయకులు సుధాకర్ ,తరుణ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు చిప్పలపల్లి వంశీ, ఉప్పుల వంశీ ,ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు పసల మగ్దలీన ,ప్రధాన కార్యదర్శి ,ఎడ్ల అమృత , సభ్యులు సిహెచ్ మంగమ్మ ,సరిత ,మహాలక్ష్మి , ఆశా కార్యకర్తలు దుర్గమ్మ ,మదనమ్మ ,నాగమణి ,సుమతి, శైలజ ,శ్రీదేవి ఇందిర ,పుష్పలత సునీత, స్వరూప, సురాంబా, సుజాత, స్వప్న ,శోభ ,భాగ్య, నాగలక్ష్మి, మధుర, సువర్ణ, అశ్విని తో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని విమర్శించే అర్హత ఎవరికి లేదు

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి



**ఆత్మకూరు (ఎం), జూలై 09 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బుధవారం జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య పై విమర్శించిన కొంతమంది బిఆర్ఎస్ నాయకుల పట్ల స్పందించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.. సొంత నిధులతో పాటు తన నెల వేతనం తో కలుపుకొని రైతుల కోసం నిలిచిపోయిన కాల్వలు తొవ్వించి, మరమ్మతులు చేయించారు.విద్యార్థుల ఉన్నత చదువుల కోసం జీతం తో పాటు సొంత నిధుల తో ఆర్థిక సహాయం అందజేశారు.నిరుపేద కుటుంబాలలో ఎవరైనా మృతి చెందితే ఆ బాధిత కుటుంబాల కోసం జీతం తో పాటు సొంత నిధుల నుండి తక్షణ ఆర్థిక సహాయం చేస్తున్నారు.పేదింటి ఆడబిడ్డ పెళ్లిళ్లకు ఆర్థిక సహాయన్ని జీతం తో పాటు సొంత నిధుల తో అందిస్తున్నారు.తన పుట్టిన రోజు సందర్భంగా గ్రామాల్లో సేవలు అందిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు, అంగన్వాడి, ఆశ,ఎఎన్ఎం లకు దుస్తువులు,చీరలు అందజేశారు.ప్రమాదవశాత్తు రోడ్డు బారిన పడి గాయాల పాలైన నిరుపేదల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నారు.ఆపద అని వచ్చిన వారికి లేదనుకుండా ఎంతో మందికి ఆర్థిక సహాయం అందిస్తున్నారు.ప్రభుత్వం నుండి నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తూ, తన సొంత నిధులతో , పాటు తనకు వచ్చే జీతం నుండి ఎంతో మందికి సహాయం చేస్తుంటే ఇవన్నీ మీకు కళ్ళకు కనపడతలేదా గతంలో అధికారం లేకపోయినా ప్రస్తుతం అధికారంలో ఉన్న తన బీర్ల ఫౌండేషన్ తరఫున పలు గ్రామాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన జలప్రదాత హిందూ ముస్లిం క్రిస్టియన్ తేడా లేకుండా వారి ప్రార్థన మందిరాలకు తనకు తోచిన విరాళాలు ఇచ్చిన గొప్ప నాయకుడు పలు గ్రామాలలో తన సొంత డబ్బులతో మట్టి రోడ్లు వేసిన ఘనత ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ముద్దాసాని సిద్దులు, నాయకులు దిగోజు నర్సింహా చారి, జన్నాయికోడే నగేష్, బత్తిని ఉప్పలయ్య, ఎగ్గిడి యాదగిరి,తండ శ్రీశైలం, బాషబోయిన పాపయ్య , పోతగాని మల్లేశం, ఎద్దు వెంకటేశ్వర్లు, దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేశం, కొండపల్లి ముత్యాలు, బాషబోయిన లింగం, తండ గోపీనాథ్, మొల్గూరి రాజు, చిత్తర్ల అనిల్, ఎలగందుల మహేష్,తొండల అనిల్, గుండేగాని కిరణ్, యాస సుభాష్, లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు తుర్కపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**తుర్కపల్లి, జూలై 09 (వార్త వేదిక సూర్య):** కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు నిరసనగా బుధవారం రోజున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు తుర్కపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం నుండి తెలుగు తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి రోడ్డుపైన రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం నుండి బ్రిటిష్ వారిపై సైతం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను కార్పొరేట్‌ల ప్రయోజనం కోసం తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కును సైతం ప్రశ్నార్థకం చేశారని , యూనియన్ ల ఏర్పాటు యాజమాన్యాల కనుసన్నల్లో జరిగే విధానం తీసుకువచ్చారని విమర్శించారు. యూనియన్ గుర్తింపు ఎన్నికలలో 51 శాతం వస్తే తప్ప గుర్తింపు ఎన్నికలు లేకుండా చేశారని విమర్శించారు.నేడు పరిశ్రమలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే మరింత పెరుగుతాయని ఇప్పటికే నామమాత్రంగా ఉన్న ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్‌ల తనిఖీలు భవిష్యత్‌లో లేకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.




మరోవైపు బిఎంఎస్ యూనియన్ కార్మికులను విడదీస్తూ కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లకు మద్దతుగా ఉంటూ కార్మిక ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం జిల్లా సిఐటియు నాయకులు గడ్డమీది నరసింహ మహిళా సంఘం మండల కార్యదర్శి ఆవుల కలమ్మ ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా నాయకులు గుండెబోయిన బలరాం గుండెబోయిన వీరేశం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ గ్రామపంచాయతీ రంగం నాయకులు బాచ్య నాయక్ దన్సింగ్ చాగ బిక్షపతి గడిపే లక్ష్మి సుశీల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఏఐటియుసి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ




**మోత్కూరు, జూలై 09 (వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం సంఘటిత, అసంఘటితరంగా కార్మికులకు భరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుక వచ్చిన 4 లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన ఈ 4 లేబర్ కోడ్‌ల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మె లో భాగంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఏ..ఐ.టి. యు. సి. మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, తేడా వ్యాపార సంస్థలను బంద్ నిర్వహించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు కొన్ని కిరాణా,వ్యాపార సంస్థలు బంద్ పాటించాయి. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో కార్మికులకు ఉన్నట్టువంటి 8 గంటల విధానాన్ని 10 గంటలకు మార్చాలని జీవో 282 ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం బానిసలకు చేస్తుందని ఆరోపించారు. గతంలో కొనసాగిన విధంగానే కార్మిక చట్టాలను కొనసాగించాలని , కనీస వేతనం 25000, కనీస పెన్షన్ 5000 రూపాయలకు తగ్గకుండా ఇవ్వాలని కోరారు.. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో 100% విదేశీ పెట్టుబడులు ఉపసంహరించుకోవాలని, స్కీం వర్కర్లను ఉద్యోగ భద్రత క్రమబద్ధీకరించాలని, కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు వెంకట్ మాట్లాడుతూ కార్మికులకు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని , 2019 మోటర్ వాహనాల చట్టాలన్నీ రద్దు చేయాలని, పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి జంగ నర్సయ్య, సివిల్ సప్లై హమాలీ యూనియన్ మండల అధ్యక్షులు పురుగుల రవి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పులకరపు మల్లేశం, గీత పని వారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుశిపాక నర్సింహ్మ, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, మండల అధ్యక్షులు గొలుసుల యాదగిరి, సిపిఐ పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పెండెం వెంకటేశ్వర్లు, తాపీ మేస్త్రి యూనియన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, స్థానిక నాయకులు గుంటి అచ్చయ్య, ఆనంద్, బర్మ సోమయ్య, మొగుళ్ల తిరుపతిరెడ్డి, కడమంచి వీరస్వామి, తాడూరి లక్ష్మీ నర్సయ్య, బొల్లేపల్లి వీరేశం, నిలిగొండ ఆశోక్, మానుపాటి సాయిలు, కడమంచి భాష తదితరులు పాల్గొన్నారు.

## 14న చలో తిరుమలగిరి.. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి వేలాదిగా తరలిరండి..

**మోత్కూరు, జూలై 09 (వార్త వేదిక సూర్య):** నూతన రేషన్ కార్డులను నోచుకోని నిరుపేదలకు మంజూరు ప్రక్రియను తుంగతుర్తి నియోజక వర్గ శాసన సభ్యులు మందుల సామేల్ సమన్వయ వేదిక ద్వారా ఈ నెల జూలై 14 నలి రాష్ట్ర వ్యాప్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తిరుమలగిరి మండలం మాలిపురం"లో సాయంత్రం 4 గంటలకు నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రారంభిస్తున్న, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు మోత్కూరు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ, మండల ప్రజలు అందరూ సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు ఆయన మండలంలోని పాటిమాట్ల గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం హాయంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డులు అందలేదన్నారు.

ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు మర్రిపల్లి యాదయ్య,, పేలపూడి మధు,మాజీ ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణచారి,మాజీ పి.ఏ.సి.ఎస్.చైర్మన్ బద్దం సత్తిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, ముషిపట్ల, పాటిమట్ల, సదర్శపూర్, దత్తప్పగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లు రమేష్, చిరుమర్తి యాదయ్య,



పల్లెర్ల భాస్కర్,మెరుగు నర్సిరెడ్డి, మాదూర్ నర్సిరెడ్డి, గుండు యాదగిరి, డెంకల నర్సయ్య, గొట్టే రఘు, ముక్కెర్ల మహేష్,ధర్మయ్య, భీమగాని నర్సయ్య, బీసు నర్సయ్య, బర్రె వెంకన్న, మమత, మంజుల, మాధవి, పరశరములు, దెందే యాదగిరి, చల్ల యాదయ్య, డెంకల రవి తదితరులు పాల్గొన్నారు.



## మదర్ డైరీ పక్షాన మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, జూలై 09 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమాట్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన నాగపురి కృష్ణ కుటుంబానికి మదర్ డైరీ పాడి రైతుగా సభ్యత్వం కలిగి ఉండటంతో సంస్థ పక్షాన మంజూరైన 10000 రూపాయల చెక్కును మదర్ డైరీ డైరెక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి బుధవారం నాడు మృతుని కుటుంబ మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాటిమాట్ల గ్రామస్తులు మోతే విజయ్ రెడ్డి, బండ వెంకట్ రెడ్డి, మోతే రాధా కిషన్, చింత సోమక్క తదితరులు పాల్గొన్నారు.








## ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ,జూలై 9(వార్త వేదిక సూర్య):
నల్గొండ మండలం, ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగు నీటికి ఇబ్బంది కలగకుండా తక్షణమే తాగునీటి వాటర్ ట్యాంకుకు కనెక్షన్ ఇప్పించాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె ముషంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పాఠశాలలో తాగునీటికి ఇబ్బంది ఉందని తెలిసి కలెక్టర్ తాగునీటి సమస్యపై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఇన్చార్జి హెడ్మాస్టర్ సైదిరెడ్డి తగు నీటి సమస్యను జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ గతంలో ఉన్న మోటర్ పనిచేయడం లేదని, వేసవి సెలవుల్లో వాటర్ ట్యాప్ లు తీసుకెళ్లిపోయారని తెలుపగా, తక్షణమే మోటారుతో వాటర్ ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కుళాయిలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొమ్మిది ,పదవ తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి మాథెమాటిక్స్ లో వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఎంఈఓ అరుంధతి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## నేడు దేవరకొండలో యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

దేవరకొండ, జూలై 9(వార్త వేదిక సూర్య): నేడు దేవరకొండలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐవైసి పని తీరు, యూత్ కాంగ్రెస్ నిర్వహించాల్సిన పనులపైన దిశానిర్దేశం చేయటం జరిగింది దీనిలో భాగంగా, ముఖ్య అతిథులుగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్గొండ జిల్లా ఇంచార్జి పొన్నం తరున్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్ నాయక్, జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి రాష్ట్ర ప్రధానకార్యదర్శి జరుపుల లక్ష్మి , జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ జిల్లా ప్రధాన





కార్యదర్శి మరియు శక్తి అభియాన్ పార్లమెంట్ బాధ్యులు శ్రీమతి కొర్ర గౌతమి రామ్ సింగ్ నాయక్ జిల్లా మరియు నియోజకవర్గం మరియు మండల కార్యవర్గ సభ్యులు కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- పీఏ పల్లి సిపిఐ మండల కార్యదర్శి కుంభం జయరాం గౌడ్**

దేవరకొండ, జూలై 9(వార్త వేదిక సూర్య):
భారత కమ్యూనిస్టు పార్టీ నల్లగొండ జిల్లా 23 వ మహాసభ సందర్భంగా కర పత్రము ఆవిష్కరణ చేసిన పి ఏ పల్లి మండల సిపిఐ మండల కార్యదర్శి కుంభం జయరాములు,




కరపత్రాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అలుగువెల్లి భాస్కర్ రెడ్డి నూనె కాంతారావు, యాద ఆంజనేయులు, ఎం మోహన్, ఎం రవి, ఎం శక్రు, బాసిపాక వెంకటయ్య తదితరులు కరపత్రాలను ఆవిష్కరించినారు.

## కార్మిక చట్టాలను పరిరక్షించాలి: ఎస్ఎఫ్ఐ

దేవరకొండ, జూలై 9(వార్త వేదిక సూర్య): దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆదానికి కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అప్పజెప్పి,కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా,





దశాబ్దాల నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడానికి నిరసనగా ఈరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా దేవరకొండ పట్టణ కేంద్రంలో కార్మికులతో ఎస్ఎఫ్ఐ నాయకత్వం కలిసి సమ్మె జయప్రదం చేయడం జరిగింది.

## ఏ వన్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, జూలై 9(వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఏ వన్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఏ వన్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించి, షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.. ఈ కార్యక్రమంలో దేవరకొండమాజీ జెడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీ ఏడ్పుల గోవింద్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజీ సర్పంచులు దొండేటి మల్లా రెడ్డి,రంగయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ గిరి యాదయ్య గౌడ్, యువ నాయకులు బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.







# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**సమ్మెతో కేంద్రానికి కనువిప్పు కలగాలి**

**పట్టణంలో పలుచోట్ల నిరసన ర్యాలీలు**

**పెద్ద గడియారం సెంటర్లో సభ**

నల్లగొండ,జూలై 9(వార్త వేదిక సూర్య):
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన సమ్మె తో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వెంటనే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్నలి లు డిమాండ్ చేశారు.

బుధవారం సిఐటియు ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి, బిఆర్ టి యు, ఐఎఫ్టియు, కేంద్ర రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు వివిధ రంగాల కార్మికులు పట్టణంలో భారీ ర్యాలీలు నిర్వహించి పెద్ద గడియారానికి చేరుకోవడం జరిగింది.




ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడు ముందుకు తెచ్చిందని అన్నారు పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల భద్రతకు ముప్పు తెచ్చిందని అన్నారు ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటిత శక్తిని బలహీన పరుస్తుందని అన్నారు లేబర్ కోడ్ ప్రకారం యాజమాన్యాలు సర్వీస్ కండిషన్స్ మార్చాలనుకుంటే ముందస్తు నోటీసు ద్వారా తెలియజేయాల్సిన అవసరం లేదని పారిశ్రామిక సంబంధాల కోడ్ అమనైతే 300 మంది లోపు పని చేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే యదేచ్ఛగా కార్మికులను తొలగించవచ్చని పేర్కొన్నారు ఏర్పాటు రిజిస్ట్రేషన్ లను కఠిన తరం చేస్తుందని అన్నారు కార్మికులు సమ్మె చేయడం సాధ్యం కాకుండా ఆంక్షలు విధిస్తుందని తెలిపారు సామాజిక భద్రత కోడ్ అమలు వల్ల ఉద్యోగులు పొందే ఈపీఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతానికి తగ్గిపోయిందని అన్నారు వేతనాల కోడు లో కనీస వేతనం నిర్ణయించడానికి ఎలాంటి శాస్త్రీయత ప్రతిపాదన లేదు డాక్టర్ ఆత్రాయుడు ఫార్ములాను తుంగలో తొక్కారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కనీస వేతనం 26000 అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు జ్వాల వెంకటేశ్వర్లు, బి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు ఆర్ ఆచారిలి మాట్లాడుతూ దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నదని అన్నారు ప్రజల ఆస్తులను కార్పోరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసే చర్యలకు ప్రతిఘటించేందుకు సమ్మె పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు దేశవ్యాప్తంగా సమ్మె విజయవంత మైందని కేంద్రానికి ఈ సమ్మె కనువిప్పు కలగాలని వెంటనే కేంద్ర బిజెపి ప్రభుత్వం విధానాలు మార్చుకోవాలని లేనియెడల తగిన విధంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కేవస్ రెడ్డి ఐ ఎన్ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మొయినుద్దీన్ ,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య టౌన్ కన్వీనర్ అవుటర్ రవీందర్ ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి దొనకొండ వెంకటేశ్వర్లు పి వెంకట్రావు,ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బొంగురాల నరసింహ బ్యాంక్ ఎంప్లాయిస్ నాయకులు ఈశ్వర్ అలీముద్దీన్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మిట్టపల్లి నందం శ్యాంసుందర్ వివిధ సంఘాల నాయకులు విజయలక్ష్మి ,గీతా రాణి మల్లీశ్వరి భిక్షం అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి , గుండె రవి, రాజు,కోట్ల అశోక్ రెడ్డి గంజి నాగరాజు రవి, సాగర్ల మల్లయ్య, సరిత కందుల నరసింహ, యాదయ్య, జానీ, సౌజన్య , వి లెనిన్ పెరిక కృష్ణ పేర్ల సంజీవ ప్రేమలత మిరియాల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం మరియు జాతీయ విద్యార్థి దినోత్సవం

దేవరకొండ,జూలై 9(వార్త వేదిక సూర్య):
బుధవారం కొండమల్లేపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో పలు పాఠ శాలల కళాశాలల విద్యార్థిని విద్యార్థులతో సెమినార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి నగర కార్యదర్శి చేపూరి కార్తీక్ మాట్లాడుతూ ఏబీవీపీ 1948 లోనే ఢిల్లీ యూనివర్సిటీలో ప్రారంభించినా,1949 జూలై 9 న అధికారికంగా కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని,ఏబీవీపీ మెంబర్షిప్, దేశవ్యాప్తంగా వివిధ నిర్మాణాత్మక కార్యక్రమాల ద్వారా ప్రపంచం లోనే No.1 స్టూడెంట్ ఆర్గనైజేషన్గా గుర్తింపు పొందిందని, విద్యార్థులలో నూతనత్వం, సృజనాత్మకతను పెంపొందుచుట కొరకు, విద్యార్థి సర్వాంగీన ఉన్నతి, విశ్వగురువుగా భారత దేశాన్ని మన కనులారా వీక్షించేందుకు, జాతీయ పునఃనిర్మాణమే లక్ష్యంగా పని చేస్తుందని ఉద్ఘాటించారు.

విద్యార్థుల వివిధ రకాల అభిరుచులకు అనుగుణంగా ఏబీవీపీ- స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్, థింక్ ఇండియా, MeDeVision, రాష్ట్రీయ కళామంచ్ , టెక్నికల్ సెల్ ఇలా 15 ఫోరమ్స్ ద్వారా ఏబీవీపీ పనిచేస్తుందని ఏబీవీపీ గొప్పతనాన్ని



తెలియచేశారు. భారత రాజ్యాంగంలో "వందేమాతరం" మన జాతీయ గేయంగా పొందుపర్చటంలో India that is Bharath అని నిలిపేందుకు విద్యార్థి పరిషత్ చేసిన కృషిని కొనియాడారు.

ఓటు హక్కు వయస్సు 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించి యువతకు ఓటు హక్కు కల్పించడంలో, జమ్మూ కాశ్మీర్కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370 ఆర్టికల్ రద్దు, CAA, NRC, జాతీయ విద్యావిధానం (NEP) లాంటి అనేక చట్టాలు, విధానాల రూపకల్పనలో ఏబీవీపీ కృషిని వివరించారు.

బ్లడ్ డొనేషన్ క్యాంపులు, చెట్లు నాటడం, స్టడీ సర్కిల్ లాంటివి ఏర్పాటు చేసి Todays Student Todays Citizen నేటి విద్యార్థి నేటి పౌరుడే అనే స్ఫూర్తితో సమాజంలోని సమకాలీన సమస్యలపై స్పందిస్తూ, నిర్మాణాత్మక దృష్టి కోణంతో ఏబీవీపీ స్థిరంగా ముందుకు సాగుతు విద్యార్థి సమస్యల పైన అనునిత్యం పోరాటం చేస్తుంది.విద్యార్థి సమస్య నుండి వీసీ నియామకం దాకా ఇంటర్ ,డిగ్రీ, బి.టెక్, మెడిసిన్ మొదలగు కోర్సుల ఫీజు నియంత్రణకై పరీక్షల నిర్వహణంలో విఫలమైనప్పుడు విద్యార్థికి బాసటగా స్కాలర్షిప్ రియంబర్స్మెంట్కై ఉద్యమం ఏబీవీపీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా హాస్టల్ కన్వీన యల మల గోపీచంద్, నరేష్, దినేష్, చరణ్, రాకేష్, కొండల్ తదితరులు పాల్గొన్నరు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి : నూనె రామస్వామి

దేవరకొండ, జూలై 9(వార్త వేదిక సూర్య):
కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కేంద్రంలో ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను 29 కార్మిక చట్టాలను పూర్తిగా తొలగించి నాలుగు కోడులుగా తీసుకువచ్చిందని ఇది కార్మికులకు పూర్తిగా వ్యతిరేకమని భారతదేశానికి స్వాతంత్రము రాకపూర్వమే 1926 కార్మిక సంఘాలు పెట్టుకునే చట్టం సాధించుకోవడం జరిగిందని 1936 వేతనాలు చెల్లింపుల చట్టం 1948 కనీస వేతనాల చట్టం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు ఉరితాడు లాగా




చేశారని ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి రైల్వే డిఫెన్స్ ఇస్రో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లాంటి సంస్థలను ఆదానీ అంబానీ లాంటి బడా కార్పోరేట్ శక్తులకు అప్పచెబుతు న్నారని కనీస వేతన చట్టాలు అమలు చేయకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా దేశంలో 40 మూడు కోట్ల మంది అసంఘటిత కార్మి కులు ఉన్నారని వారికి సామాజిక భద్రత సంక్షేమ చట్టాలు లేవని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాల పైన మున్ముందు మరింత పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి మండల నాయకులు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హరి కళ్ళు చరణ్ రెడ్డి ఏఐటీయూసీ నాయకులు రామవత సోమ్లా నాయక్ వెంకటయ్య ఆటో సంఘ నాయకులు ఆదిరాల శ్రీను పంగ శ్రీరాములు జంగయ్య రామావత్ బాలు బావోజి బోడ శంకర్ వెంకటయ్య కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# నార్కెట్పల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నల్లగొండ,జూలై 9(వార్త వేదిక సూర్య):
భూ భారతిపై వచ్చిన దరఖాస్తులన్నింటిని 3 రకాలుగా విభ జించుకుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులకు సూచించారు.సాదాబైనామాలు, తిరస్కరణకు గురైనవి, అంగీకరించిన దరఖాస్తులుగా మూడు భాగాలుగా విభజించుకోవాలని, ప్రతిరోజు ఈ వివరాలన్నింటినీ స్ప్రెడ్ షీట్లో పంపించాలని చెప్పారు. బుధవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, నార్కెట్పల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మీ సేవ ద్వారా తహసిల్దార్ కార్యాలయానికి నూతన రేషన్ కార్డుల కై వచ్చిన యూనిట్లు,కొత్త దరఖాస్తుల వివరాలను ఆర్ ఐ లాగిన్ తో పరిశీలించారు.అలాగే రేషన్ కార్డుల పై తహసీల్దార్ కార్యాలయంలో తీసుకొన్న చర్యలు పరిశీలించారు. భూ భారతి పై ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తహసిల్దార్, ఆర్ఐలకు భూ భారతి దరఖాస్తుల పరిశీలన, పరిష్కారంపై సూచనలు చేశారు.

అంతకు ముందు జిల్లా కలెక్టర్ మీ-సేవ కేంద్రానికి వెళ్లి మీ- సేవ కేంద్రానికి ధ్రువపత్రాల కోసం వచ్చిన దరఖాస్తులు, రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులు, పెండింగ్లో ఉన్న దరఖాస్తులు పరిశీలించారు. అంతేకాక ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఫీజులు తీసుకోవాలని మీ-సేవ ఆపరేటర్ ను ఆదేశించారు. ఈ




సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థుల చదువు, సౌకర్యాలు, పరిశుభ్రత, తదితర అంశాలను పరిశీలించారు. కాగా ఇక్కడ నాలుగు తరగతి గదులకు మరమ్మతులు అవసరమని గుర్తించి వాటిని ఆధునీకరించాలని ఆదేశించారు. అలాగే బాలురు, బాలికలకు మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ రైతు మిత్ర ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అన్ని రకాల ఎరువు లను ఆన్లైన్లోనే అమ్మాలని, ఆఫ్లైన్లో అమ్మవద్దని



యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గోడౌన్ ను సైతం తనిఖీ చేశారు . ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఎరువులు అమ్మాలని ,లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్,డి ఈ ఓ భిక్షపతి,డి ఎస్ ఓ వెంకటేశం, మత్స్య శాఖ ఏడి చరిత, నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# నరందాసు మల్లయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, జూలై 9(వార్త వేదిక సూర్య):
దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కొండమల్లేపల్లి మహిళా మండల అధ్యక్షురాలు కంభంపాటి వెంకటమ్మ తండ్రి నరందాసు మల్లయ్య గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు దశదినకర్మ సందర్భంగా నరందాసు మల్లయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. అనంతరం చింతకుంట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను గత కొన్ని రోజుల క్రితం నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి స్వగృహంలో పంది రుద్రమ్మ శీను గారిని పరామర్శించడం జరిగింది ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎవరైనా నిరాశ పడవలసిన అవసరం లేదు ఎల్జిబిలిటీ ఉన్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినది



గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు సూచించారు

ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాప నాయక్, మాజీ సర్పంచులు శ్రీను, శవ్వ వెంక టయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్, శివ, రమేష్,నాయకులు ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల




అధ్యక్షులు ఏదుల ఎల్లయ్య, దాసరి శంకరయ్య ఏదుల బుచ్చయ్య ఏదుల యేసయ్య పంది రామస్వామి ఏదుల నాగయ్య శంకరయ్య దుబ్బాక శీను శవ్వ మదర్ పిల్లి వెంకటయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేస్తాం...

**టిఎస్‌సివి రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**

మునుగోడు, జూలై 09 (వార్త వేదిక సూర్య): మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే టువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ సామాజిక చైతన్యత కార్యకర్తలు యువకులు రాష్ట్రవ్యాప్తంగా జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ వార్డ్ నెంబర్స్ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా పోటి చేయడానికి ముందుకొస్తూ మమ్ములను సంప్ర దిస్తున్న సందర్భంగా కార్యకర్తల అభిప్రాయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో అభ్యర్థుల నిలబెడుతున్నామని తెలియజేశారు అదేవిధంగా రైతు రుణ మాఫీ రైతుబంధు విషయంలో రైతులకు జరుగుతున్నటువంటి అన్యాయాల పైన త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్ర మంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు కొర్ర సాగర్ నాయక్, కొల్ల మహేష్ ముదిరాజ్, లింగం యాదవ్, సింగం కృష్ణ, గజేంద్ర, దువ్వ నవీన్, నక్కరాజు, అనుమల శ్రీరామ్, ఈసం రామకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగుల మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా

చౌటుప్పల్, జూలై 09 (వార్త వేదిక సూర్య): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ వ్యతిరేక విధానాలకు విరుద్ధంగా కేంద్ర విద్యుత్ కమిటీ పిలుపుమేరకు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ డివిజన్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా చేపట్టడం జరిగింది. ఈ ధర్నాలో డివిజనల్ ఇంజనీర్ డిఎస్ మల్లికార్జున




మాట్లాడుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులందరూ ఏకమై పోరాటం చేయాలని ప్రైవేటు సంస్థలు విద్యుత్ సంస్థల నిర్వహణ చేయడం సాధ్యం కాని పని అని ఒరిస్సాలో విద్యుత్ సంస్థలు ప్రైవేటీకరణ చేసినప్పుడు జరిగిన పరిణామాలు అందరికీ తెలుసునని అందుకోసం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులందరూ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో 1104 యూనియన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి గారు, ఇంజనీర్స్ అసోసియేషన్ తరపున బోయ మల్లేష్, జే.నరసింహ, 327 యూని యన్ తరపున విజయ్ కుమార్ నిర్వహణ చేశారు. ఈ కార్యక్రమంలో పి.తిరు మలయ్య మీర్జా షకీల్ బేగ్, సురేందర్ రెడ్డి అశోక్ అక్బర్ సంతోష్ రెడ్డి కృష్ణారెడ్డి సురేష్ ,యస్. సత్యనారాయణ, మిస్బావుద్దీన్ మల్లేష్ వెంకటేష్ నరసింహ శ్రీనివాస్, జాంగిర్ సత్తిరెడ్డి వెంకటాచారి,రాములు, రామాంజనేయులు పి.విశాల జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అనిత విజయ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

ఎల్ బి నగర్, జూలై 09(వార్త వేదిక సూర్య): పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చంద్రమోహన్ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా సాగర్ రింగ్ రోడ్ చౌరస్తా నుండి ఎల్బీనగర్ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు కు అప్పుచెప్పకుండా నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు





చేయాలన్నారు. 282 GO ని వెంటనే రద్దు చేసి పెరుగుతున్న ధరలకనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు రూ. 26 వేలు పెంచాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో సిపిఎం, సీఐటీయూ నాయకులు గడ్డం రవీందర్, మంతాని యాదయ్య, పొట్టేపాకు రామస్వామి, దండు రాధా, గంగమ్మ, లక్ష్మయ్య, జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మభ్యపెట్టడం మాని శాశ్వత పరిస్కారం చూపండి

**- క్వారీ ఏర్పాటుకై ట్రాక్టర్ యూనియన్ నాయకుల డిమాండ్**

చెన్నూర్, జులై 09. (వార్త వేదిక సూర్య): చెన్నూరు పట్టణ కేంద్రంలో అధికార యంత్రాంగం ఏర్పాటు చేస్తున్న సాండ్ బజార్ ను చెన్నూరు ట్రాక్టర్ యూనియన్ నాయకులు వ్యతిరేకించారు. తాము చేస్తున్న సమ్మె నీరు గార్చేందుకు మాత్రమే సాండ్ బజార్ ఏర్పాటు చేస్తున్నారని, తమ గోడు ఆలకించి అధికారులు శాశ్వత పరిష్కారంగా సమీపంలో గల గోదావరి నదిలో



ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానికంగా మైనింగ్ మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి ఉన్నప్పటికీ చెన్నూరు పట్టణ ప్రజలకు నాణ్యమైన అందించ లేకపోవడం బాధాకరమని సాండ్ బజార్ ఏర్పాటుతో తమకు సైతం పనికి తగ్గ ప్రతిఫలం అందదని, కావున తమ సంక్షేమార్థం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ట్రాక్టర్ యూనియన్ నాయకులు హెచ్చరించారు.

# లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని ర్యాలీ, ధర్నా

**- ఎండి. జహంగీర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి...**

చౌటుప్పల్, జూలై 09 (వార్త వేదిక సూర్య): జూలై 9 దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె చౌటుప్పల్ కేంద్రంలో మార్కెట్ యార్డ్ నుండి బయలుదేరి తగడపల్లి రోడ్డు బస్టాండ్ మీదుగా ఆర్డిఓ ఆఫీస్ వరకు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని ర్యాలీగా బయలు దేరినారు. ఆర్టీవో ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున కార్మిక సమస్యలపై నినాదాలు చేసినాను అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారులకు వచ్చినప్పటి నుండి కార్మికులు స్వాతంత్రం రాకముందు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను అందులో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడులు చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేసి నా బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మెప్పు పొందుతున్నది కార్మికులు కన్నెర్ర చేసి దేశవ్యాప్తంగా సమ్మె




చేస్తున్నారు ఇకనైనా బిజెపి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఎలాంటి కాలయాపన చేయకుండా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేయడమైనది లేనిచో కార్మికులు సమరశీల పోరాటాలకు వెనుకాడకుండగా కార్మిక కర్షక సంఘటిత అసంఘటిత కార్మికులతో పెద్ద ఎత్తున కదిలి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి గద్దె దిద్దుతామని డిమాండ్ చేసినారు అనంతరం ఆర్డిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సభలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ బత్తుల దాసు గడ్డం వెంకటేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గురు కృష్ణారెడ్డి సిపిఎం మండల కార్యదర్శి సైదులు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కురు పెద్ద శ్రీనివాస్ పల్లె శేఖర్ రెడ్డి పిల్లి శంకరయ్య రాయగిరి కృష్ణయ్య మాంద్ర శీను పిల్లి శంకరయ్య జొన్న కంటి దేవయ్య కొండ శ్రీశైలం కల్వకుంట్ల శివకుమార్ తిగుల రమేష్ మంద్ర కోటయ్య బండా నరసింహ ఎం యుగంధర్ రెడ్డి ఆకుల ధర్మయ్య పల్లె మధు కృష్ణ సుజాత చంద్రకళ ఉగ్గ మారమ్మ సుజాత చంద్రకళ మల్లమ్మ జ్యోతి తదితర కార్మికులు పాల్గొన్నారు

# కోటి రూపాయలతో జగిత్యాలలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణాలు

**అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్**

**పోచమ్మ బోనాల సందర్భంగా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల, జూలై 09 (వార్త వేదిక సూర్య): జగిత్యాలలో పలువాడు బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ రవికుమార్ శంకుస్థాపన చేశారు అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పట్టణం పచ్చదనం, పారిశుధ్యం కోసం ప్రజల సహకారం అవసరమన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి కృషి చేస్తానని ఆయన తెలిపారు

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 140 కోట్ల నిధులు పట్టణ అభివృద్ధికి మంజూరు చేసిందన్నారు నూతనంగా జగిత్యాల పట్టణ అభివృద్ధికి 50 కోట్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.




ప్రజలు లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలన్నారు.రాష్ట్రంలో ఎక్కడాలేని విదంగా 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జగిత్యాలలో డబల్ బెడ్ రూం ఇండ్ల కు మౌలిక సదుపాయాల కల్పన కు 20 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం అన్నారు. 4 కోట్ల తో సమీకృత మార్కెట్ నిర్మాణం...అదనంగా 30 లక్షల నిధులు మంజూరు చేసి పూర్తి చేయటం జరిగింది. పట్టణంలో ప్రతి చోట నాణ్యత తో పనులు జరుగుతున్నాయి..

ఇందిరమ్మ ఇళ్లకు మహిళ సంఘాల ద్వారా 1 లక్ష రూపాయల రుణం ఇచ్చే అవకాశం ఉంది. ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు, కమిషనర్ స్పందన ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, ఆడువాళ జ్యోతి లక్ష్మణ్,చెట్పల్లి సుధాకర్, దయాళ శంకర్,ఎల్లారెడ్డి,

మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు అల్లే గంగాసాగర్,వీరబత్తిని పద్మజ శ్రీనివాస్,కోరే గంగమల్లు,పిట్ట ధర్మరాజు,సమిండ్ల వాని శ్రీనివాస్, అవారీ శివ కేసరి బాబు,పులి రమ, నాయకులు ఓరుగంటి నగేష్,శ్రీమంజరి,గుమ్ముల అంజయ్య,శంకర్,రాజు,గంగమ్ వేణు,గట్టురాజు, ఏవో శ్రీనివాస్, డి ఈ వరుణ్, ఏయి లు ,అనిల్, శరన్,

మున్సిపల్ సిబ్బంది,మాజీ కౌన్సిలర్ లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు చలో కలెక్టరేట్..ఇంటి స్థలం కోసం కలెక్టరేట్ ముందు ధర్నా

**మాకు ఇంటి స్థలం ఇచ్చేంతవరకు మేము భూమి నుంచి కదిలేదే లేదు**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**

భువనగిరి టౌన్, జూలై 09 (వార్త వేదిక సూర్య): భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 700 సర్వే నెంబర్ లో గత నాలుగు రోజులుగా భూ పోరాటం కొనసాగుతుంది. ఈ సందర్భంగా భూ పోరాటం నీ ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ గారు. మాట్లాడుతూ ఇండ్లు లేని







నిరుపేదలకు 700సర్వే నెంబర్లు పట్టా కాగితం ఉన్నవాళ్లు ఇక్కడ గుడిసెలు వేయడం జరిగింది గుడిసెల పోరాటం కేంద్రం దగ్గరకు ఎమ్మార్వో గారు మరియు ఆర్డీవో గారు రెవెన్యూ అధికారులు పోలీస్ బలగాలతో వచ్చి తాడిపత్రిలో వేసిన గుడిసెలను తొలగించి తగలబెట్టారు గత 20 సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూమి కబ్జాకి గురైతుందని కానీ ప్రభుత్వం పేద ప్రజలు వేసుకున్నటువంటి గుడిసెలను తగలబెట్టడం సిగ్గుచేటు అన్నారు.నాలుగు రోజుల నుంచి భూ పోరాటం జరుగుతున్నప్పటికీ ఉన్నటువంటి ఎమ్మెల్యే గారు. పట్టించుకోవడంలేదని అన్నారు ఎమ్మెల్యే గారు ఈ భూ పోరాటం పై స్పందించి ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇయ్యాలని అన్నారు. అలాగే భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో రేపు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ 700 సర్వే నెంబర్లు ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇవ్వాలి ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టే వరకు ఈ భూ పోరాటం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కల్లూరి నాగమణి, బర్ల వెంకటేష్, వల్దాసు అంజయ్య, లక్ష్మయ్య, లలిత,రాహుల్, రియాజ్, సాజిత్,మరియు భూపాలట కమిటీ కన్వీనర్ దొడ్డి శంకర్, మంజుల, అరుణ, కళావతి,నరసింహ, రేణుక, సుజాత,మరియు పోరాట వాసులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం

**కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం**

చౌటుప్పల్,జూలై 09 (వార్త వేదిక సూర్య): కేంద్ర కార్మిక సంఘాలు నేడు తలపెట్టిన దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం అయిందని, కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, మరియు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. సమ్మె సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు, సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జాతీయ రహదారిపై నిర్వహించారు.అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవో గారికి వినతిపత్రం అందించడం జరిగింది.

ఈ సందర్భంగ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా, పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగాయన్నారు. మరొక వైపు, కార్పొరేట్ కుటుంబాల ఆస్తులు, సంపద ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయని, ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు కార్మిక కోడ్లను అమలుచేయాలని కేంద్ర




ప్రభుత్వం ప్రయత్నించారన్నారు. కార్మికులు పోరాడి, అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ రద్దు చేయడానికి నరేంద్రమోదీ ప్రభుత్వం కుయుక్తులు పన్నారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు తీర్పులనూ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలన్నిటినీ భూస్థాపితం చేయడమే పనిగా మోడీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మిక కోడ్ లు అమలులోకి వస్తే ఎనిమిది గంటల పనిదినం, కనీస వేతనాలు, సామాజిక భద్రత, సంఘం పెట్టుకునే హక్కు సంఘాల రిజిస్ట్రేషన్లు-గుర్తింపు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ఆందోళనలు చేసే హక్కులు అన్నీ తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కార్మిక వర్గ హక్కులపై జరుగుతున్న దాడిని ప్రజలంతా ప్రజాస్వామ్యం పై దాడిగా భావించాలన్నారు. బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) చట్టాలను పౌర హక్కులపై దాడికి ప్రయోగిస్తున్నారని. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 111 ప్రకారం, కార్మికులు సంఘటితంగా తమ హక్కులను డిమాండ్ చేస్తే, దాన్ని సంఘటిత నేరంగా పరిగణించి, తీవ్రమైన జైలుశిక్షలు, పెనాల్టీలు విధిస్తున్నారని ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వ ఈ చర్యలన్నీ కార్పొరేట్లు అంబానీ, ఆదానీల ప్రయోజనాల కోసమే,చట్టాల సంస్కరణలు తీసుకు వస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు కార్మిక కోడ్ల రద్దుతో పాటు, రూ.26,000 కనీస వేతనం, 8గంటల పనిదినం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆశా, అంగన్వాడి తదితర స్కీం వర్కర్స్ రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహణ, మరికొన్ని డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఐ సిపిఎం నాయకులు పల్లె శేఖర్ రెడ్డి, గంగాదేవి సైదులు, ఏఐటియుసి, సిఐటియు నాయకులు పిల్లి శంకర్, ఎండి పాషా, బండారు నరసింహ, పంపగల శంకరయ్య, బెడద రమేష్, ఉడత రామలింగం, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్, బత్తుల సుధాకర్, దాసరి యాదయ్య, దాసరి అంజయ్య, మహేశ్వరం యాదయ్య, నందీశ్వర్, నరేష్, నరేష్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల జాతరకు చెక్కులు పంపిణీ చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్, జూలై 09(వార్త వేదిక సూర్య) రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగ కు రాష్ట్రంలో ఎటువంటి ఆదాయం లేని దేవాలయాలకు ఆర్థిక భరోసా కల్పించి బోనాల పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకునే విధంగా తోడ్పాటు అందించే కార్యక్రమం లో భాగంగా ఈరోజు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 256 దేవాలయాలకు సుమారు 72 లక్షల రూపాయలను చెక్కుల ద్వారా మారేడ్ పల్లి లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



హాజరై చెక్కుల పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో, బోనాల పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకునే విధంగా సహాయ సహకారాలు అందిస్తుందని, బోనాల పండుగ అంటేనే లష్కర్ బోనాలు అని దేశవ్యాప్తంగా లష్కర్ బోనాలకు ప్రత్యేక స్థానం ఉందని,ఈ ఒరవడిని భావి తరాలు కూడా ముందుకు తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని, అధికారులు, పోలీస్ డిపార్ట్మెంట్ కూడా బోనాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు .ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్ జూలై 09 (వార్త వేదిక సూర్య): సిఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని 52 మంది లబ్ధిదారులకు తన పికెట్ క్యాంప్ కార్యాలయంలోని సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయనా మీడియాతో మాట్లాడుతూ.. ఆరోగ్య సమాజమే అభివృద్ధి సాధిస్తుందని, అలాగే పేదవారికి వైద్యం భారం కాకుండా చూసేందుకు, పేదవారికి కూడా కార్పోరేట్ స్థాయి వైద్యం లభించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద అందిస్తున్న సిఎంఆర్ఎఫ్ మరియు ఎల్ఓసి లను అత్యంత వేగంగా లబ్దిదారులకు అందిస్తున్నామని అన్నారు. అలాగే ఆరోగ్య శ్రీ పథకం కూడా విజయవంతంగా అమలవుతుందని, ప్రభుత్వ మల్టిస్పెషాలిటి హాస్పిటల్స్ నిర్మాణం వేగంగా జరుగుతుందని అన్నారు. అదేవిధంగా చెక్కులు అందుకున్నలబ్దిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ధన్యవాదాలు తెలియచేశారు.



# 3 BHKకి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది : హీరో సిద్ధార్థ్

హీరో సిద్ధార్థ్ లేటెస్ట్ ఫ్యామిలీ బ్లాక్ బస్టర్ 3 BHK. శ్రీ గణేష్ దర్శకత్వం వహించారు. శరత్ కుమార్ , దేవయాని, యోగి బాబు, మీతా రఘునాథ్, చైత్ర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శాంతి టాకీస్ బ్యానర్‌పై అరుణ్ విశ్వ నిర్మించిన చిత్రం జూలై 4న విడుదలై ఘన విజయాన్ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా




మేకర్స్ థాంక్ యూ మీట్‌ని నిర్వహించారు. హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ.. ఈ సినిమా ప్రేక్షకులకు చేరిందంటే దానికి కారణం మీడియా. ముందుగా మీడియా వారందరికీ థాంక్యూ. ఒక స్వీట్ ఫిల్మ్ ని ఆడియన్స్ దగ్గరికి చేరవేశారు. ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. ఒక క్లాసిక్ సినిమాకి ఉండాల్సిన క్వాలిటీస్ అన్ని ఈ సినిమాకి ఉన్నాయి. ఈ సినిమాలో పార్ట్ కావడం గర్వంగా ఉంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో స్క్రిప్ట్ చదివిన వెంటనే మా నాన్నగారిని కౌగిలించుకున్నాను అని చెప్పాను. తర్వాత ఇందులో ఉండే ఎలిమెంట్స్ అన్ని రిలేట్ చేసుకునేలాగా ఉంటాయని అన్నాను. ఆ రెండిటిని ఆడియన్స్ ఈరోజు ఎక్స్పీరియన్స్ చేస్తున్నారు. ఈ కథ ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. ఈ సినిమా చూసిన అందరూ కూడా చాలా అద్భుతంగా ఉందని మెసేజ్లు పెడుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. ఈ సినిమాలో ప్రతి కొడుకు థియేటర్ కి వెళ్లి తండ్రిని చూడగలుగుతున్నాడు. ప్రతి తండ్రి కొడుకుని చూడగలుగుతున్నాడు. ఒక కామన్ మ్యాన్ కథ చెప్పడం నాకు. గెలుపు మన దగ్గరికి వచ్చేటప్పుడు ఆ సంతృప్తి వేరు. అలాంటి ఆనందాన్ని డైరెక్టర్ శ్రీ గణేష్ ఈ సినిమాలో చూపించాడు. ఈ సినిమాలో ప్రభు క్యారెక్టర్ లాగే నేను కూడా లైఫ్ ని రెండుసార్లు రీసెట్ చేశాను. ప్రభు పాత్ర చాలా విషయాలు నాకు చాలా విషయాలు నేర్పింది. ఓడిపోవడం పర్మినెంట్ కాదని డైరెక్టర్ ఈ సినిమాతో చాలా అద్భుతంగా చూపించాడు. అరుణ్ విశ్వా చాలా మంచి కంటెంట్ ని సపోర్ట్ చేసే ప్రొడ్యూసర్. వారితో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. శ్రీ గణేష్ రైటింగ్ అద్భుతంగా ఉంటుంది. డైరెక్టర్ గా చాలా క్లియర్ విజన్ తో ఉంటాడు. ఈ సినిమాకి రెండో రోజు నుంచి ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. మేము ఏపీ తెలంగాణలో థియేటర్స్ విజిట్ చేయబోతున్నాం.

ఫస్ట్ వీక్ తర్వాత ఇంత క్రౌడ్ చూడడం బ్యూటిఫుల్ ఎక్స్పీరియన్స్. ఈ సినిమాని రిలీజ్ చేసిన మైత్రి మూవీ మేకర్స్ కి చాలా థాంక్స్. ఈ సినిమాకు పని చేసిన ప్రతి టెక్నీషియన్ ఆర్టిస్ట్ కి నేను రుణపడి ఉన్నాను. శరత్ కుమార్ గారు దేవయాని గారు ఈ సినిమా చేయకపోతే ఇంత అందంగా వచ్చేది కాదు. ప్రతి ఇంట్లో ఉండే తల్లిదండ్రులని వాళ్ళు మా కళ్ళ ముందుకు తీసుకువచ్చారు. మితా చెల్లెలు క్యారెక్టర్ కి ప్రాణం పోసింది. చైత్ర నాలుగు సీన్స్ చేసి బెస్ట్ పెర్ఫార్మర్ అవార్డు తీసుకుంది (నవ్వుతూ) అమృత్ రామ్నాథ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. ఈ ఆల్బమ్ మెమొరబుల్ గా ఉండిపోతుంది. ఈ సినిమాకి ఆడియన్స్ నుంచి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ ని ఎప్పటికీ మర్చిపోలేను. ఈ సినిమాకి ఎంత మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు'అన్నారు.



# 'మారెమ్మ'- పవర్ ఫుల్ ఫస్ట్ లుక్

మాస్ మహారాజా రవితేజ బ్రదర్ యాక్టర్ రఘు కుమారుడు యంగ్ చాప్ మాధవ్ రూరల్ రస్టిక్ మూవీ 'మారెమ్మ'తో హీరోగా సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు.

ఈ హై-ఆక్టేన్ ప్రాజెక్ట్‌ను మంచాల నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు తమ ప్రొడక్షన్ నంబర్ 1గా నిర్మిస్తున్నారు. ఈరోజు మేకర్స్ ఈ చిత్రం ఇంపాక్ట్ ఫుల్ టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ రెండింటినీ రిలీజ్ చేశారు. ఇది పవర్ ఫుల్ రూరల్ గ్రామీణ యాక్షన్ డ్రామాగా ఉంటుందని హామీ ఇస్తోంది. ఫస్ట్ లుక్ మాధవ్‌ను రూరల్ అవతార్‌లో పరిచయం చేస్తుంది. చెక్డ్ షర్ట్, లుంగీ ధరించి, మెడలో క్యాజువల్‌గా చుట్టుకున్న టవల్‌తో, మాధవ్ రగ్గడ్ రూరల్ హీరోగా కనిపించారు. అతని చెదిరిన జుట్టు, గడ్డం ఆ పాత్రకు పర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యాయి.

పోస్టర్ బ్యాక్ డ్రాప్ లో ఉంచబడిన ఒక గేదె, బలం, ఆధిపత్యాన్ని సూచిస్తుంది. మాధవ్ పొడవాటి కర్రను పట్టుకుని ఏదైనా సవాలును ఎదుర్కోవడానికి సిద్ధం గా వున్నట్లు కనిపించారు. పోస్టర్, టైటిల్ అదిరిపోయాయి. మాధవ్‌ను ఫెరోషియస్ రగ్గడ్ పాత్రలో ప్రజెంట్ చేయడానికి మంచాల నాగరాజ్ పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను రాశారు. మాధవ్ తన తొలి పాత్ర కోసం కంప్లీట్ గా మేకోవర్ అయ్యారు. వినోద్ కుమార్, వికాస్ వశిష్ట, దయానంద్ రెడ్డి, వి.ఎస్.రూప లక్ష్మి ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో మాధవ్ సరసన దీపా బాలు కథానాయికగా నటిస్తోంది.

## సంచలన దర్శకుల
# న్యూ అప్‌డేట్స్

పాన్ ఇండియాలో భారీ హిట్లు ఇచ్చినా డైరెక్టర్లు ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది అంటే స్టార్ హీరోల డిమాండ్ ఏ రేంజ్ లో ఉందో అర్ధం పడుతుంది. వాళ్లు ఖాళీ అయ్యేవరకూగానీ స్టార్ డైరెక్టర్లు ఎవ్వరూ మరో హీరోతో సినిమా చేయడానికి సాహసించడం లేదు. డైరెక్టర్లు అంతా రాజమౌళి రూల్ నే పాటిస్తున్నారు. అవసరమైతే రెండు మూడేళ్లు అయినా ఖాళీగా ఉంటాం తప్ప హీరోల విషయంలో తగ్గేదేలే అంటున్నారు. మరి అలా ఖాళీగా ఉన్న డైరెక్టర్ల విషయానికి వస్తే... ఆర్సీ 17 చిత్రాన్ని సుకుమార్ రామ్ చరణ్ తో ప్రకటిం చిన సంగతి తెలిసిందే. గేమ్ ఛేంజర్ ఆన్ సెట్స్ లో ఉండగానే ఈప్రకటన వచ్చింది. తన శిష్యుడితో చేయాల్సిన ఆర్సీ 16 పెద్దిపూర్తయితే గానీ చరణ్‌నుంచి క్లియరెన్స్ రాదని తెలిసినా సుకుమార్ 17 నాదేనంటూ ప్రకటనిచ్చారు. కానీ ఇప్పుడీ సినిమా ఎప్పుడు మొదలవుతుంద కూడా తెలియదు. పెద్ది పూర్తవ్వాలి. రిలీజ్ అవ్వాలి. ఆ తర్వాతే రామ్ చరణ్ ఆర్సీ 17 గురించి ఆలోచించేది. అప్పటి వరకూ సుకుమార్ 17ని చెక్కుతూనే ఉంటారు. గురూజీ త్రివిక్రమ్ కూడా ఇదే వరుసలో ఉన్నాడు. బన్నీ 22వ చిత్రం ఛాన్స్ అట్లీకి ఇవ్వడంతో గురూజీ వెయిట్ చేయాల్సిన పరిస్థితి. మద్యలో వెంకటేష్ తో సినిమా చేస్తాడని వినిపిస్తుంది. కానీ అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. అలా జరగలేదు అంటే ఏడాదిన్నర పాటు త్రివిక్రమ్ బన్నీ కోసం ఎదురు చూడాల్సిందే. యంగ్ సంచలనం ప్రశాంత్ వర్మ కూడా ఖాళీగా నే ఉంటున్నాడు. కాంతార ఫేం రిషబ్ శెట్టితో హను మాన్ కి సీక్వెల్ గా జై హనుమాన్ ప్రకటించాడు. కానీ రిషబ్ కాంతార ప్రీక్వెల్ పనుల్లో ఉండటంతో అది పూర్తయ్యే వరకూ అతడి డేట్లు దొరికే పరిస్థితి లేదు. ప్రస్తుతం పీసీయూ పనుల్లో ప్రశాంత్ బిజీగా ఉన్నాడు. ఇంకా వంశీ పైడిపల్లి లాంటి స్టార్ డైరెక్టర్ కూడా హీరో కోసమే ఎదురు చూస్తున్నారు.



# అదిరిపోయే యాక్షన్ ప్రోమోతో 'కింగ్‌డమ్'

తెలుగులో రూపొందుతోన్న భారీ చిత్రాల్లో 'కింగ్‌డమ్' ఒకటి. విజయ్ దేవరకొండ, సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'కింగ్‌డమ్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, 'హృదయం లోపల' గీతం విశేషంగా ఆకట్టుకున్నాయి. 'కింగ్‌డమ్' విడుదల కోసం విజయ్ అభిమానులతో పాటు, సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా చిత్ర విడుదల తేదీని ప్రకటించారు నిర్మాతలు. 'కింగ్‌డమ్' చిత్రం జూలై 31, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఒక ప్రోమోను విడుదల చేసింది. ఈ ప్రోమో సినిమాపై అంచనాలను రెట్టింపు చేసేలా ఉంది.



## స్పోర్ట్స్ | SPORTS

# ఇది జస్ట్ హనీమూన్ పీరియడ్

**రాబోయే మూడు టెస్టుల్లో అసలు ప్రెజర్ మొదలవుతుంది**

**ప్రతి మ్యాచ్‌తో కెప్టెన్సీ మరింత టఫ్‌గా మారుతుంది**

**భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ**

ఇంగ్లాండ్ సిరీస్‌తో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ స్టార్టింగ్ జర్నీ అదిరిపోయింది. రెండు మ్యాచ్‌ల్లో, నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 2 సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ సాధించాడు. కెప్టెన్సీ స్కిల్స్‌తో కూడా ఇంప్రెస్ చేశాడు. కానీ, భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ మాత్రం ఓ వార్నింగ్ ఇచ్చాడు. గిల్ ప్రస్తుతం "హనీమూన్ పీరియడ్"లో ఉన్నాడని, కానీ అసలైన సవాళ్లు ముందున్నాయని చెప్పాడు.




తన 53వ బర్త్‌డే (జులై 8) సందర్భంగా ఈడెన్ గార్డెన్స్‌లో మాట్లాడుతూ.. గిల్ పెర్ఫార్మెన్స్‌ను దాదా మెచ్చుకున్నాడు. కానీ కెప్టెన్‌గా అతడికి అసలైన పరీక్షలు ఇంకా మొదలు కాలేదన్నాడు. కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్న రెండు మ్యాచ్‌ల్లోనే గిల్ టెరిఫిక్ పెర్ఫార్మెన్స్‌తో చెలరేగాడు. ఇప్పటికే మూడు సెంచరీలు (ఒక డబుల్ సెంచరీతో కలిపి) బాది, 146.25 యావరేజ్‌తో 585 రన్స్ చేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టు లో అతను కొట్టిన 269, 161 పరుగుల స్కోర్లు.. భారత్ 336 రన్స్ భారీ తేడాతో గెలవడానికి, సిరీస్‌ను 1-1తో సమం చేయడానికి కీలకంగా మారాయి. ఈ దెబ్బతో, ఒక టెస్ట్ మ్యాచ్‌లో హయ్యెస్ట్ రన్స్ చేసిన ఇండియన్ బ్యాటర్‌గా గిల్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. రాహుల్ ద్రవిడ్ 2002లో ఇంగ్లాండ్‌లో నెలకొల్పిన 602 రన్స్ రికార్డును బ్రేక్ చేయడానికి గిల్‌కు కేవలం 18 పరుగులే కావాలి. గిల్ ఫామ్ చూసి, లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ తో పోలుస్తున్నారు. ఆస్ట్రేలియా దిగ్గజం బ్రాడ్‌మన్ 1936-37 యాషెస్ సిరీస్‌లో కెప్టెన్‌గా 810 రన్స్ చేశాడు. సిరీస్‌లో ఇంకా మూడు టెస్టులు మిగిలున్నాయి. 88 ఏళ్ల నాటి ఆ రికార్డును బ్రేక్ చేయాలంటే గిల్ ఇంకో 225 రన్స్ చేయాలి. ఇలాంటి ఫీట్స్ చాలా రేర్, కానీ ఇంతటి ప్రెజర్‌లో ఇదే ఫామ్ కొనసాగించడం ఈజీ కాదని గంగూలీ గుర్తుచేశాడు. గిల్ ఫామ్‌ను మెచ్చుకున్న గంగూలీ, ఈ జర్నీ ఎప్పుడూ ఇంత స్మూత్‌గా ఉండదని చెప్పాడు. "కెప్టెన్‌గా ఇది తనకు హనీమూన్ పీరియడ్ లాంటిది. కానీ, రాబోయే మూడు టెస్టుల్లో అసలు ప్రెజర్ మొదలవుతుంది" అన్నాడు. అంచనాలు పెరిగేకొద్దీ ప్రతి మ్యాచ్‌తో కెప్టెన్సీ మరింత టఫ్‌గా మారుతుందని గంగూలీ అభిప్రాయపడ్డాడు. భారత క్రికెట్‌లో టాలెంట్‌కు అస్సలు లోటు ఉండదని గంగూలీ అన్నాడు. ఒకరి తర్వాత మరొకరు ఎప్పుడూ ముందుకొస్తారని చెప్పాడు. "గావస్కర్, కపిల్, సచిన్, ద్రవిడ్, కుంబ్లే లాంటి లెజెండ్స్ తర్వాత మనకు కోహ్లీ వచ్చాడు. ఇప్పుడు గిల్, జైస్వాల్, ఆకాశ్ దీప్, ముఖేశ్, సిరాజ్ ఉన్నారు. ప్రతి జనరేషన్‌లో ఇలాంటి హీరోలు ఉంటారు" అని గంగూలీ చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ, కోహ్లీ, అశ్విన్ వంటి సీనియర్ల ప్లేస్‌ను కొత్త కుర్రాళ్లు ఎంతో కాన్ఫిడెన్స్‌తో రీప్లేస్ చేస్తున్నారని మెచ్చుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో భారీగా గెలిచినంత మాత్రాన రిలాక్స్ అవ్వొద్దని గంగూలీ వార్నింగ్ ఇచ్చాడు. "ఇంకా సిరీస్ 1-1తోనే ఉంది. మరో మూడు మ్యాచ్‌లు ఆడాలి. లార్డ్స్‌లో టీమిండియా ఫ్రెష్‌గా స్టార్ట్ చేయాలి" అని అన్నాడు. కన్సిస్టెంట్‌గా ఆడటమే అసలు ఛాలెంజ్ అని, ఒక్క గేమ్‌తో సిరీస్ గెలవలేమని, ప్రతీ టెస్టు కొత్త ప్రెజర్‌ను తెస్తుందని గుర్తుచేశాడు. ఫ్యూచర్‌లో టీమిండియా హెడ్ కోచ్ అవుతారా అని అడిగితే, గంగూలీ వ్యూహాత్మకంగా ఆన్సర్ ఇచ్చాడు. ఆ ఆలోచన ఉందని చెబుతూనే.. "ఎవరైనా ఏదైనా కోరుకోవచ్చు, కానీ రియాలిటీ వేరు. చూద్దాం. దీని గురించి అప్పుడే మాట్లాడలేం" అని ముగించాడు.

# అగ్రస్థానంలో హ్యారీ బ్రూక్

- రెండో స్థానంలో జో రూట్
- గిల్ ఆల్ టైమ్ బెస్ట్ ర్యాంక్
- 807 రేటింగ్స్‌తో ఆరో స్థానం
- టాప్ 10లోకి దూసుకొచ్చిన గిల్
- ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్ విడుదల

భారత్‌తో జరిగిన ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 158 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ హ్యారీ బ్రూక్ నంబర్ వన్ బ్యాట్స్‌మన్‌గా మారాడు. ఇప్పటి వరకు టాప్‌లో ఉన్న సహచరుడు జో రూట్‌ను వెనక్కి నెట్టేశాడు. హ్యారీ బ్రూక్ 886 పాయింట్లతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. రూట్ 868 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. ఇద్దరి మధ్య 18 పాయింట్ల తేడా ఉంది. బ్రూక్ ర్యాంక్ పెరుగుదలకు ఇండియాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో బాగా తోడ్పడింది. హెడింగ్లీలో జరిగిన మొదటి టెస్టులో 99 పరుగులు చేశాడు. తర్వాత ఎడ్జ్‌బాస్టన్ ఇన్నింగ్స్ అతనికి మంచి ప్రశంసలు లభించాయి. రెండో టెస్టులో రూట్ విఫలమవ్వడంతో బ్రూక్‌కు మంచి ఛాన్స్ లభించింది. హ్యారీ బ్రూక్ 2022 నుంచి టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు. తన కెరీర్ ప్రారంభంలోనే ఈ స్థానాన్ని సాధించాడు. బ్రూక్ ఇప్పటివరకు 27 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు, ఇందులో 45 ఇన్నింగ్స్‌లలో 2619 పరుగులు చేశాడు. బ్రూక్ టెస్ట్‌లో 59.5 సగటుతో పరుగులు చేస్తున్నాడు. ఈ ఆటగాడు తన మూడు సంవత్సరాల కెరీర్‌లో 317 పరుగుల అత్యధిక స్కోరును సాధించాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ కేన్ విలియమ్సన్ 867 పాయింట్లతో ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. భారతీయ యశస్వి జైశ్వాల్ 858 పాయింట్లతో నాల్గో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియా దిగ్గజం స్టీవ్ స్మిత్ 813 పాయింట్లతో ఐదో స్థానాన్ని నిలుపుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. దీంతో అతని ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్ గణనీయంగా పెరిగింది. రెండు మ్యాచ్‌ల్లో అతని స్థిరమైన ప్రదర్శనతో 807 పాయింట్లతో 15 స్థానాలు




ఎగబాకాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో అతని అద్భుతమైన సెంచరీలు ఈ పెరుగుదలలో కీలక పాత్ర పోషించాయి. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్?లో పరుగుల వరద పారిస్తున్న గిల్ లేటెస్ట్ టెస్టు ర్యాంకింగ్స్?లో సత్తా చాటాడు. ఏకంగా 15 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 10లోకి దూసుకెళ్లాడు. గిల్ ప్రస్తుతం 807 రేటింగ్స్?తో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు ఇంగ్లాండ్ యంగ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (886 రేటింగ్స్) టాప్?లోకి దూసుకెళ్లాడు. రూట్?ను వెనక్కినెట్టి బ్రూక్ అగ్రస్థానం దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా 790 పాయింట్లతో 7వ స్థానంలో కొనసాగుతున్నాడు. భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఒక స్థానం దిగజారి బావుమాతో కలిసి ఏడో స్థానంలో ఉన్నాడు. శ్రీలంక క్రికెటర్ కమిందు మెండిస్ 781 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ యువ వికెట్ కీపర్-బ్యాటర్ స్మిత్ టాప్ 10లోకి ప్రవేశించాడు. అద్భుతమైన ప్రదర్శనతో స్మిత్ 16 స్థానాలు ఎగబాకి ఇప్పుడు 753 రేటింగ్‌తో 10వ స్థానంలోకి చేరారు. రెండో టెస్ట్‌లో ఇంగ్లాండ్‌ను 336 పరుగుల తేడాతో ఓడించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. 608 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే ఇంగ్లాండ్ 276 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయం పరుగులపరంగా టీమిండియా అతిపెద్ద విదేశీ విజయంగా నిలిచింది. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌తో అద్భుతంగా రాణించారు. రెండు ఇన్నింగ్స్‌లలో 269, 161 పరుగులు చేశారు. భారత జట్టు భారీ స్కోరు చేయడంలో రిషబ్ పంత్, రవీంద్ర జడేజా కీలక పాత్ర పోషించారు. ఇదే ఊపుతో లార్డ్స్‌లో జరిగే మూడో టెస్ట్ ఉత్కంఠభరితమైన పోటీగా ఉంటుందని అంచనాలు ఉన్నాయి.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**